# వర్కింగ్ జర్నలిస్ట్

## సమాచార స్రవంతి

సంపుటి: 13
సంచిక : 8
ఆగస్టు 2024
వెల: రూ. 5/-



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు టి.డి.జనార్ధన్ ద్వారా అభినందనలు తెలియజేసిన ఫెడరేషన్ ప్రతినిధులు



సమాచార శాఖ డైరెక్టర్‌గా నియమితులైన హిమాంశు శుక్లాకు అభినందనలు తెలియజేసిన ఫెడరేషన్ ప్రతినిధివర్గం



విశాఖపట్నంలో జులై 13వ తేదీ జరిగిన ఫెడరేషన్ జిల్లా మహాసభ దృశ్యం



# ఓరుగల్లులో ఒరిగిన కలం

## కూతురుతో కలిసి యువ జర్నలిస్టు యోగి ఆత్మహత్య!

### జర్నలిస్టు వర్గాల్లో విషాదం

**రైతులు, చేనేత కార్మికుల ఆత్మహత్యలకు జర్నలిస్టులు జతకలిశారు. సమాజహితం కోరే జర్నలిస్టులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు ఎదురుకావడం విషాదకరం.**

వరంగల్ యువ జర్నలిస్ట్, తొలి వెలుగు చానెల్ రిపోర్టర్‌గా పనిచేస్తున్న యోగి రెడ్డి తన కూతురు ఆద్య(9)తో కలిసి హన్మకొండ ఏకశిల పార్కుకు సమీపంలోని తన ఇంట్లో ఆగస్టు 10వ తేదీ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతను సంఘటన స్థలంలోనే మృతి చెందగా కూతురు ఆద్య ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలొదిలింది. ఈ సంఘటన ఆగస్టు 10వ తేదీ రాత్రి జరిగింది. హన్మకొండలోని ఏకశిలా పార్కుకు సమీపంలో అద్దె రూంలో ఉంటున్న యోగి ఉదయం నుంచే రూం నుంచి బయటకు రాలేదని తెలుస్తోంది. సాయంత్రం యోగి సన్నిహితులు ఆయన ఇంటికి వెళ్లిన సమయంలో ఎంత పిలిచినా స్పందించకపోవడంతో అనుమానంతో తలుపులు తొలగించి చూశారు. యోగి ప్రాణాలు కోల్పోయి కనిపించగా, అపస్మారక స్థితిలో ఉన్న ఆయన కూతురును కొంతమంది జర్నలిస్టులు, సన్నిహితులు ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. యోగి ఆత్మహత్య ఎందుకు చేసుకున్నాడనే విషయంపై స్పష్టత లేదు. కుటుంబ సమస్యలే కారణమా? మరేదైనా ఉందా? అన్నది తెలియాల్సి ఉంది.

**అగ్రెసివ్ జర్నలిస్ట్..!**

జర్నలిజంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న యోగి రెడ్డికి మంచి పేరు ఉంది. అగ్రెసివ్‌గా ఉండేవాడు. జర్నలిస్టుల సమస్యలపై గళం వినిపించేవాడు. సామాజిక మాధ్యమాల్లోనూ తరుచూ జర్నలిస్టుల సమస్యలపై చర్చ పెట్టేవాడు. జర్నలిస్టుల సమస్యల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధమంటూ పలుమార్లు ప్రకటించాడు. యోగి ఆత్మహత్య ఘటనతో ఓరుగల్లు జర్నలిస్టులు షాక్‌కు గురయ్యారు. యోగితో సన్నిహితంగా ఉన్న జర్నలిస్టులు కన్నీటి పర్యంతమవుతున్నారు. యోగి స్వగ్రామం జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం వనపర్తి.

**ఎన్ఏజె సంతాపం**

వరంగల్ జిల్లా యువ జర్నలిస్టు యోగిరెడ్డి తన కూతురితో కలిసి ఆత్మహత్య చేసుకోవడం పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య, కోశాధికారి ఎ.అమరయ్య, ఎన్.ఎ.జె తెలంగాణ రాష్ట్ర శాఖ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవలకాలంలో రైతులు, చేనేత కార్మికుల తరువాత జర్నలిస్టుల్లో ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఇందుకు గల కారణాలను అన్వేషించి పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. సమాజహితం కోసం శ్రమించే జర్నలిస్టులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని, సమస్యలను ఎదుర్కొనేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని విజ్ఞప్తి చేశారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 13 ఆగస్టు 2024 సంచిక: 8**


## లోపలి పేజీల్లో...


ఓరుగల్లులో ఒరిగిన కలం .............. 2
సమాచార శాఖ డైరెక్టర్‌కు ఫెడరేషన్ అభినందన ............ 4
కార్టూనిస్టు సుభానికి ప్రెస్ కౌన్సిల్ అవార్డు ................................ 5
జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు ........................ 7
జర్నలిస్టులందరికీ మెడిక్లెయిమ్ చెల్లించండి ............ 8
జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి......................... 12
విజయసాయిరెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం...................... 13
వాడుక భాషకు ప్రామాణికత ఉండదు.................................. 15
సాంస్కృతిక పునరుజ్జీవనంలో చంద్రం పాత్ర ---------------- 17
ప్రభుత్వ దృష్టికి జర్నలిస్టుల సమస్యలు ..................... 19
డెక్కన్ క్రానికల్ కార్యాలయంపై దాడి హేయం ....... 25
వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పొడిగింపు...... 26



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

జి.ఆంజనేయులు
ఎస్.వెంకట్రావు
వి.నవీన్‌రాజ్
ఎమ్. శ్రీనివాస్
బి.ఎన్.ప్రసాదరావు
వి.గోపి
వి.రామారావు
ఆర్.రామాంజనేయులు
బి. ఈశ్వరరావు
కె.వేణుగోపాలరావు
టి.మద్దులేటి
వి.భక్తవత్సలం
ఒ.శాంతి
ఎస్.మురళీశంకర్
కె.ఎస్.శంకరరావు
జి. శీనుబాబు
డి.మధుసూదనరావు

డిజైనర్:



**PUBLISHED, PRINTED AND EDITED BY**
**G. Anjaneyulu on behalf of**
**Andhra Pradesh Working**
**Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, A.P.

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross Roads, Hyderabad-500 020.

**EDITOR**
**A.Amaraiah**
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9912199494
RNI No. APMUL/2009/37690


# నడిదారిలో దిక్కుతోచని జర్నలిస్టు!

విశాఖపట్నంలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి విలేకరుల సమావేశం పెట్టి జర్నలిస్టులను అనుచితంగా ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో వార్తాసేకరణకు వెళ్లిన జి న్యూస్ విలేకరిపై, విడియోగ్రాఫర్‌పై పోలీసులు దాడి చేశారు. అమెరికాకు చెందిన వాల్‌స్ట్రీట్ జర్నల్ రిపోర్టరుకు రష్యా కోర్టు 16 సంవత్సరాల జైలుశిక్ష విధించింది. గోదావరిఖనిలో సీనియర్ జర్నలిస్టు నాయిని మదునయ్య ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. వరంగల్లులో తెలుగువెలుగు విలేకరి యోగి రెడ్డి కూతురు ఆద్యతో సహా ఆత్మహత్య చేసుకున్నాడు. ఇవి ఆగస్టు నెలలో జరిగిన ఆత్మహత్యలు. ఇటీవలకాలంలో చిన్న పెద్ద మీడియా సంస్థల్లో పనిచేసే జర్నలిస్టులు ఆర్థిక సమస్యల సుడిగుండంలో చిక్కుకుని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీటికితోడు గల్లీ నుంచి ఢిల్లీ వరకు జర్నలిస్టుకు రోజువారీ పనిలో ఎదురయ్యే ఇబ్బందులకు కొదవలేదు. చెప్పుకుంటూ పోతే జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యల చిట్టా చిత్రగుప్తుని లెక్కలా అంతూదరీ లేకుండా పోతున్నది. ఉద్యోగ భద్రతకు హామీ లేదు. నెల జీతానికి దిక్కులేదు. కుటుంబం సజావుగా సాగేందుకు వీలు కుదరడం లేదు. జర్నలిస్టుగా విధినిర్వహణలో వార్త రాసినా తప్పే, రాయకున్నా తప్పే అనే విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ఇన్ని సమస్యల మధ్య వృత్తిధర్మం నెరవేరుస్తున్నామన్న తృప్తి కూడా దక్కడం లేదు. వీటన్నింటికీ తోడుగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులూ తక్కువేమీ కాదు. సంఘవ్యతిరేక శక్తులు, రాజకీయ శక్తులు, అధికార యంత్రాంగంలో కీలకస్థానాల్లో ఉన్నవారి ప్రమేయంతో వారికి వ్యతిరేక వార్తలు రాసారనో, ప్రసారం చేశారనో దాడులు చేయడానికి, చంపడానికి, భయపెట్టడానికి వెనకాడ్డం లేదు. బతుకు బండి సజావుగా సాగేందుకు హామీ ఇస్తారన్న యాజమాన్యాలు తమ లాభాలు తప్ప మరో ఊసెత్తడం లేదు. మీడియా యాజమాన్యాలను దారిలో పెట్టి చట్టబద్ధంగా పనిచేసేవారికి ఇవ్వాల్సిన జీతనాతాలు, ఇతర సదుపాయాల కల్పనకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వాలు ఆ మాటే ఎత్తడం లేదు. స్వప్రయోజనాలు పరమావధిగా మారి వ్యాపార సంస్కృతి వెర్రితలలు వేస్తున్న తరుణంలో జర్నలిస్టులకు అండగా నిలిచేందుకు, కష్టాల నుంచి బయటపడవేసేందుకు, అతి పురాతనమైన ఈ వృత్తి పవిత్రమైనది, ప్రజాప్రయోజనం కాంక్షించేందుకు ఉద్దేశించిందనే అభిప్రాయం కలిగించేందుకు ప్రజాస్వామిక శక్తులు ముందుకు రావాల్సిన తరుణమిది.



# సమాచార శాఖ డైరెక్టర్‌కు ఫెడరేషన్ అభినందన

ఆంధ్రప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హిమాన్షు శుక్లాను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు సమాచార శాఖ కార్యాలయంలో గల ఆయన ఛాంబర్లో జులై 14వ తేదీ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు సంబంధించి వివిధ సమస్యల్ని డైరెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దేశంలోని 13 రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్‌లో కూడా జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం ఉన్న వర్కింగ్ జర్నలిస్టు సంక్షేమనిధికి ప్రభుత్వం మరికొంత జోడించి సమగ్రంగా పెన్షన్ పతకం అమలు చేయాలని కోరారు. వివిధ రకాల నిబంధనలను సడలించి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డుల్ని ఇన్ టైం లో రెన్యువల్ చేయాలని, చిన్న పత్రికల విషయంలో జియస్టీ మినహాయింపు యివ్వాలని, జర్నలిస్టులకు పెన్షన్ విధానాన్ని అమల్లోకి తేవాలని, అక్రిడిటేషన్ కమిటీలో ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని, ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలు కేటాయించాలని, అర్హులై వుండి దరఖాస్తు చేసుకోని జర్నలిస్టులకు కూడా ఇళ్ళస్థలాల కేటాయింపు విషయం పునరాలోచించాలని, జర్నలిస్టులకు ప్రతి యేటా ఇచ్చే అవార్డుల్ని ప్రకటించాలని, రాష్ట్రంలోని జర్నలిస్టుల స్థితిగతులను అధ్యయనం చేయడం అవసరమని, అదేవిధంగా పత్రిక, న్యూస్ ఛానల్, వార్తలను ప్రసారం చేసే కేబుల్ టివిలో కనీసం ఎంతమంది జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు అవసరమవుతారో ఒక నిర్ధారణ చేస్తే అనేక సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉందని, అందుకు వీలుగా జర్నలిస్టులు, నాన్‌జర్నలిస్టు ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, యాజమాన్య ప్రతినిధులతో కలిసిన మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయడం సముచితంగా ఉంటుందని ఫెడరేషన్ ప్రతినిధివర్గం తరపున ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, అధ్యక్షులు ఎస్. వెంకట్రావు స్పష్టంగా డైరెక్టర్ హిమాన్షు శుక్లాకు వివరించారు. ఈ కమిటీకి రిటైరయిన హైకోర్టు న్యాయమూర్తిని నియమించి పరిమిత కాల పరిమతితో నివేదిక తెప్పించేందుకు ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టుల ఆరోగ్యబీమా పథకం ప్రతియేటా నిరంతరంగా కొనసాగించేందుకు వీలుగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ జర్నలిస్టుల పేరిట చాలాయేళ్ళుగా అవార్డులు ఇస్తున్నారని, ఇటీవల కాలంలో వాటిని నిలిపివేశారని, వైఎస్సార్ జీవనసాఫల్య అవార్డును మాత్రమే ఆచ్చారని ఈ విషయంలో కూడా సమీక్షిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని ఫెడరేషన్ ప్రతినిధివర్గం సూచించింది. రాష్ట్రం విడిపోయిన తరువాత సమాచార శాఖకు ఐఎఎస్ అధికారిని నియమించింది ఇప్పుడే. డైరెక్టర్‌ను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్(ఏపీబీజేఏ) రాష్ట్ర కన్వీనర్ వి.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కలిమిశ్రీ, కార్యదర్శి ఎం.బి. నాధన్, ఏపీడబ్ల్యుజేఎఫ్ వెస్ట్ కమిటీ కార్యదర్శి ఉదయ ఫణికుమార్, ఎపిబిజెఎ నాయకులు అబ్దుల్ అలీమ్, ఏపీడబ్ల్యుజేఎఫ్ నాయకులు సురేష్ బాబు కుర్రా, పటౌడి, కొండబాబు, ఆనంద్, బాషా తదితరులు పాల్గొన్నారు.

# కార్టూనిస్టు సుభానికి ప్రెస్ కౌన్సిల్ అవార్డు



ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతి యేటా జర్నలిస్టుల్లోని వివిధ విభాగాలలో ఇచ్చే అవార్డుల్లో డెక్కన్ క్రానికల్ కార్టూనిస్టు సుభాని ఎంపికయ్యారు. కార్టూన్లు, క్యారికేచర్ల విభాగంలో 2023 సంవత్సరానికి ఆయన ఈ అవార్డు




దక్కించుకున్నారు. ఆయనకు ఈ అవార్డు రావడం పట్ల రెండు తెలుగు రాష్ట్రాల్లోని కార్టూనిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 5న న్యూఢిల్లీలో జరిగే ఒక కార్యక్రమంలో ఈ అవార్డును ఆయన అందుకున్నారు.

**జర్నలిస్టు సంఘాల హర్షం**

డెక్కన్ క్రానికల్‌లో కార్టూనిస్టుగా పనిచేస్తున్న సుభానికి జర్నలిజంలో జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ ఏజే), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్లు( ఏపీ బీజేఏ) సంయుక్తంగా హర్షం ప్రకటించాయి. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతి ఏటా ఇచ్చే ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాల్లో భాగంగా 2023 సంవత్సరానికి గాను ఆయనకు ఈ అవార్డు లభించడం పట్ల ఎన్.ఎ.జె సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య, కోశాధికారి ఎ.అమరయ్య, ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఎ.పి.బి.జె.ఎ కన్వీనర్లు వి.శ్రీనివాసరావు, కె.మునిరాజులు హర్షం వ్యక్తం చేశారు. వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే కార్టూన్లు, క్యారికేచర్ల విభాగంలో ఆయన ఈ అవార్డు పొందారు.

ఈ అవార్డు కింద జ్ఞాపిక, మెమెంటోతో పాటు 50 వేల రూపాయల నగదు అందజేశారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ జస్టిస్ రంజన ప్రకాష్ దేశాయ్ సమక్షంలో ఈ అవార్డును బహూకరించారు.. 2022 ఫిబ్రవరి 5వ తేదీ డక్కన్ క్రానికల్ లో ప్రచురితమైన కార్టూన్ ఈ అవార్డు దక్కించుకుంది. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇచ్చే జాతీయస్థాయి అవార్డులను గెలుచుకోవడం పట్ల తెలుగు రాష్ట్రాల జర్నలిస్టుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్గం -మొబైల్ నంబర్లు, మెయిల్స్

1. **ఎన్ .చంద్రబాబు నాయుడు,** ముఖ్యమంత్రి
   మొబైల్ : 99635-10004, 97057-10004
2. **కె. పవన్ కళ్యాణ్,** ఉప ముఖ్యమంత్రి
   మొబైల్ : 93813-09696
   Email: pawan.k786@gmail.com
3. **ఎన్. లోకేష్,** మానవ వనరులు,ఐటీ శాఖ
   మొబైల్ : 0863-2499999
   Email: lokeshnara@gmail.com
4. **కె. అచ్చెన్నాయుడు,** వ్యవసాయం, సహకారశాఖ
   మొబైల్ : 94401- 96777
   Email: katchannaidu@gmail.com
5. **కొల్లు రవీంద్ర,** గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి
   మొబైల్ : 99851-22254
   Email: kolluravindra@gmail.com
6. **నాదెండ్ల మనోహర్,** పౌరసరఫరాల శాఖమంత్రి
   మొబైల్ : 98490-00006
   Email: nadendalamanohar@gmail.com
7. **పి.నారాయణ,** పట్టణాభివృద్ధిశాఖ మంత్రి
   మొబైల్ : 98481-72501
   Email: narayanaponguru@gmail.com
8. **వంగలపూడి అనిత,** హోం, విపత్తు నిర్వహణ శాఖ
   మొబైల్ : 80994-88888, 90955-48888
   Email: anithavangalapudi@gmail.com
9. **సత్యకుమార్ యాదవ్,** ఆరోగ్యశాఖ మంత్రి
   మొబైల్ : 98105-09999, 74829-99999
   Email: satyaosd@gmail.com
10. **ఎన్. రామానాయుడు,** జలవనరుల శాఖమంత్రి
    మొబైల్ : 92477-31129
    Email: ramanaidunimmala@gmail.com
11. **ఎన్.ఎం.డి.ఫరూక్,** మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి
    మొబైల్ : 98496-99920
    Email: ministerfarook@gmail.com
12. **ఎ.రామనారాయణరెడ్డి,** దేవాదాయ శాఖ మంత్రి
    మొబైల్ : 98490- 48855, 94412-20555
    Email: ananmramanarayanareddy139@gmail.com
13. **పయ్యావుల కేశవ్,** ఆర్థికశాఖ మంత్రి
    మొబైల్ : 98480-32984
    Email: payyavulakeshav@gmail.   com
14. **ఎ. సత్య ప్రసాద్,** రెవెన్యూ శాఖ మంత్రి
    మొబైల్ : 99120-77777, 96764-47777
    Email: anaganimla@hotmail.com
15. **కె. పార్థసారథి,** సమాచార, గృహనిర్మాణశాఖ
    మొబైల్ : 98483-04112, 96983-59999
    Email: nitinkrishna1811@gmail.com
16. **డి. వీరాంజనేయస్వామి,** ఎస్సీ సంక్షేమ శాఖమంత్రి
    మొబైల్ : 98491-94903
    Email: doctorswamydola@gmail.com
17. **జి. రవికుమార్,** విద్యుత్  శాఖ మంత్రి
    మొబైల్ : 98485-25717
    Email: gravikumarmlaaaddanki@gmail.com
18. **కందుల దుర్గేష్,** పర్యాటక శాఖ
    మొబైల్ : 91128-99999
    Email: lakshmidurgesh@gmail.com
19. **జి.సంధ్యారాణి,** ఎస్టీ సంక్షేమ శాఖ
    మొబైల్ : 94916-99633
    Email: sandhyatdp@gmail.com
20. **బి.సి. జనార్ధనరెడ్డి,** రహదారులు,భవనాల శాఖ
    మొబైల్ : 94944-94944, 94410- 43333
    Email: bcjreddy2@gmail.com
21. **టి.జి. భరత్,** పరిశ్రమల శాఖమంత్రి
    మొబైల్ : 98483-59999
    Email: tgbharath@hotmail.com
22. **ఎస్.సవిత,** బి.సి సంక్షేమం,చేనేతశాఖ
    మొబైల్ : 94406-10201, 83091-70485
    Email: savithahpe1@gmail.com
23. **వాసంశెట్టి సుభాష్,** కార్మికశాఖమంత్రి
    మొబైల్ : 95344-44999
    Email: subashforrcp@gmail.com
24. **కొండపల్లి శ్రీనివాస్,** చిన్నతసహాపరిశ్రమలశాఖ
    మొబైల్ : 91771-12349
    Email: skondapalli9@gmail.com
25. **ఎం.రామ్ ప్రసాద్ రెడ్డి,** రవాణా శాఖ
    మొబైల్ : 63610-27470
    Email: prasadreddy3@gmail.com


**సేకరణ: ఎ.కొండబాబు**

# జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు!

## హేతుబద్ధ మార్గదర్శకాలకు హైకోర్టు ఆదేశం



జర్నలిస్టులకు ఇచ్చే గుర్తింపు కార్డులకు సంబంధించి ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు అసంబద్ధమైనవని, సరైన మార్గదర్శకాలను రూపొందించాలని ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. చిన్న పత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజక వర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) జారీ చేసే విషయంలో హేతుబద్ధమైన నిబంధనలను రూపొందించకుండా చేసిన వర్గీకరణను హైకోర్టు తప్పుపట్టింది. ఈ మార్గదర్శక సూత్రాలు ఎంతమాత్రం చెల్లుబాటు కావని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ – 2016లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది. చిన్న వార్తాపత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్‌నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్, ప్రభుత్వ వాదనలు విన్న అనంతరం హైకోర్టు 'చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ,బీ,సీ,డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదని భావించింది. తగిన వివరణ,సమర్థన లేకుండా మిగతావారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం చెల్లదని అభిప్రాయపడింది. రెండు నెలలలో పారదర్శక హేతుబద్ధ ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి' అని హైకోర్టు ఆదేశించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల రాష్ట్రంలోని చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# అమెరికా జర్నలిస్టుకు 16 ఏళ్ల జైలు

గూఢచర్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న అమెరికాకు చెందిన వాల్‌స్ట్రీట్ జర్నల్ జర్నలిస్టు ఎవాన్ గెర్ష్‌కోవిచ్‌కు 2024 జులై 20న రష్యా కోర్టు 16 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఈ మేరకు స్వెర్డ్‌లోవ్స్క్ ప్రాంతీయ న్యాయస్థానం జడ్జి ఎండ్రె మైనెవ్ తీర్పు వెలువరించారు. గత 478 రోజులుగా ఎవాన్ రష్యాలో అక్రమంగా నిర్బంధంలో ఉన్నారు. తాజా శిక్షను వాల్‌స్ట్రీట్ జర్నల్, అమెరికా ప్రభుత్వం తీవ్రంగా ఖండించాయి. ఇది రాజకీయ ప్రేరిత కేసని అభివర్ణించాయి.




# జర్నలిస్టులందరికీ మెడిక్లెయిమ్ చెల్లించండి

## దశలవారీగా సమస్యల పరిష్కారానికి కలెక్టర్ హామీ

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆగస్టు 3న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్,ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖ జిల్లా యూనిట్లు కలెక్టర్‌కు పలు అంశాలుతో కూడిన వినతిపత్రం సమర్పించాయి. ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఏపీడబ్ల్యుజేఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్‌లు జర్నలిస్టుల సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్‌ల జిల్లా శాఖల మహాసభలు జరిగిన నేపథ్యంలో ఆ మహాసభ చేసిన తీర్మానాలను కలెక్టర్‌కు తెలియజేశారు. జర్నలిస్టులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి వివరించారు. కనీస వేతనాలు కూడా పొందలేని స్థితిలో ఉన్న జర్నలిస్టుల పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వం కల్పించిన ఆరోగ్యబీమా పథకంలో జర్నలిస్టుల వాటా మొత్తాన్ని సిఎస్ఆర్ నిధుల నుంచి చెల్లించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ఫెడరేషన్ నాయకులు కోరారు. అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికీ జర్నలిస్టుల వాటా మొత్తం 1250 రూపాయల మెడీక్లెయిమ్ చెల్లించాలని కోరగా సి ఎస్ ఆర్ నిబంధనలు పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజుల్లో 50శాతం రాయితీ కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న అక్రిడేషన్లను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ సీఎస్ఆర్ ఫండ్స్ నుండి మెడిక్లెయిమ్ చెల్లింపు విషయమై తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు,అక్రిడేషన్లు ఫీజు రాయితీ, జిల్లా స్థాయిలో అటాక్స్ కమిటీలు ఏర్పాటు వంటి డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వ పరముగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు అన్ని సమస్యలు పరిష్కరించనున్నట్లు చెప్పారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దశలవారీగా చొరవ తీసుకుంటుందని కలెక్టర్ ఫెడరేషన్ ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు,మదన్ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. రవికుమార్, ఉపాధ్యక్షులు ఎన్. రామకృష్ణ ఇతర ప్రతినిధులు గొడబ రాంబాబు నాయుడు, కడలి రాజేంద్రప్రసాద్, చిరంజీవి, మోహన్ తదితరులు ఉన్నారు.



# టి.డి.జనార్ధన్‌తో ఫెడరేషన్ ప్రతినిధివర్గం

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్, వెబ్‌సైట్ కమిటీ ఛైర్మన్ టి.డి.జనార్ధన్‌ను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. విభజిత ఆంధ్ర ప్రదేశ్‌కు రెండవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతల్ని చేపట్టిన నారా చంద్రబాబునాయుడుకు టి.డి.జనార్ధన్ ద్వారా శుభాకాంక్షలు అందజేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించే ప్రయత్నంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనాపరంగా బిజీగా వుంటున్న ఆయనకు మీ ద్వారా ఫెడరేషన్ పక్షాన శుభాకాంక్షలు అందజేయమని జనార్ధన్‌ను ఫెడరేషన్ నాయకులు కోరారు. జర్నలిస్టుల సమస్యల గురించి ముఖ్యమంత్రికి మంచి అవగాహన ఉన్నదని, వాటి పరిష్కారం త్వరలో సాధ్యమవుతుందనే ఆశాభావాన్ని ఫెడరేషన్ ప్రతినిధివర్గం జనార్ధన్‌తో వ్యక్తం చేశారు. ఫెడరేషన్ ప్రతినిధులకు ముఖ్యమంత్రిని కలిసే అవకాశం కల్పిస్తే రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరిస్తామని తెలియజేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆంజనేయులు నేతృత్వంలో రాష్ట్ర నాయకులు కొండబాబు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కలిమిశ్రీ, కుర్రా సురేష్ బాబు జనార్ధన్‌ను కలిసిన ప్రతినిధివర్గంలో ఉన్నారు.

# విశాఖ కమిషనర్ సంపత్‌కుమార్‌కు అభినందనలు

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి. సంపత్ కుమార్‌ను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా ప్రతినిధివర్గం కలసి అభినందనలు తెలియజేసింది. జులై 24న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కమిషనర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగానే కమిషనర్‌కు పుష్ప గుచ్ఛంతోపాటు శేష వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగానే విశాఖ నగరానికి సంబంధించిన అంశాలపై కమిషనర్‌తో చర్చించారు. నగరాభివృద్ధికి సంబందించి అందరి సహకారంతో ముందుకు సాగుతామని కమిషనర్ చెప్పారు.. కార్యక్రమంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు, సిద్దు తదితరులు పాల్గొన్నారు. విశాఖపట్నం మునిసిపల్ కమిషనర్‌గా సంపత్‌కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పి.నారాయణ్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. అగస్టు1వ తేదీ గ్రేటర్ కమిషనర్ సంపత్‌కుమార్‌ను ఆయన జన్మదినోత్సవ సందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధివర్గం కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.







**Churchill, Truman and Stalin before Potsdam Conference, first post W W II meeting from 17.7.1945 to 2.8.1945**

Potsdam is capital of Brandenburg Land state, Eastern Germany, 25 kms from Berlin. Winston Churchill, the British P.M, replaced by Clement Attlee after 1945 elections, Harry Truman, the US President and Joseph Stalin, the leader of Soviet Union met in Potsdam to decide how to punish the defeated Nazi Germany, the establishment of post-war order, peace treaty issues and countering the effects of the war. Germany surrendered unconditionally on 8.5.1945. The trio wanted to avoid mistakes of the Paris Peace Conference of 1919 after First World War. Distribution of countries btn Soviet and US blocks was already decided. It is injustice to divide Germany and punish Germans for Hitler's mistakes.

**Lyudmila Pavlichenko, the lioness and Lady Death to Hitler's army in World War II was born on 12.7.1916.**




Pavlichenko, called the Russian Bitch From Hell, is the most successful female sniper in history, who killed 309 German soldiers in 2nd World War. She was metal grinder, sprinter, pole vaulter also. When Hitler sent his troops into the Soviet Union in June, 1941 Pavlichenko volunteered for the Red Army, which wanted her to become a nurse. She took a rifle with telescopic sight. Shot Germans, once with a Russian soldier's dead body beside. Germans were desperate to stop her. Offered her to make German Officer. She was the first Soviet citizen welcomed at the White House. In 43 American cities she told that she killed Germans to avoid their killing women, children, aged and Jews.



**Hitler ordered German army to advance on Stalingrad (now Volgograd), Russia on 23.7.1942 by Directive No.45.**

The Stalingrad battle is infamous as one of the largest and bloodiest engagements in modern warfare from August 1942 to February 1943. More than 20 lack troops fought. 20 lack people, including tens of thousands of Russian civilians, were killed or injured. Hitler's intention of this war was to capture Caucasus oilfields. But Stalingrad was more devastating for Germany. Upto 2.5 lakh Germans died. 1 lakh were taken as Soviet prisoners of war. Hitler didn't take responsibility for the defeat. But was depressed and upset.



**Alexander the Great, King of Macedonia and military leader was born in Pella, Macedonia, now Greece on 20.7.356 BC.**

Alexander by the age 30 years created one of the largest empires of the ancient world, from Ionian sea to the Himalayas. He was undefeated in battle and one of the greatest military commanders. Son of king Philip II of Macedon was tutored by the philosopher Aristotle before becoming King after his father's death. In 334 BC Alexander set of with 40,000 men. Defeated Persian forces in Ionian coast, Egypt and Gaugamela in 331 BC. Vanquished Bacteria. Married Roxana daughter of Bactrian leader. In 327 BC he crossed the Indus river to invade India. On 10.06.323 BC he died mysteriously perhaps from typhoid fever complicated by excessive wine through poisoning.

**Sirimavo Bandaranaike on 20.7.1960 became the World's First Female Head of State of Ceylon, now Srilanka.**



Sirima Ratwatte Dias Bandaranaike was the world's first female prime minister. Born on 17.4.1916 in Ratnapura, British Ceylon. Received Catholic education but was Buddhist. Her husband S.W.R.D. Bandaranaike was murdered in 1959. She won the 1960 election. As P.M. implemented socialist policies. Nationalised industries. Made Sinhala the official language. Played a role in the Non Aligned Movement. Faced economic difficulties, youth uprising, tensions between the Sinhalese and Tamils. 1994 to 2000 she served her final term as PM. Her daughter Chandrika Kumaratunga was the President. This is the World's First Mother Daughter pair to lead a country. She died on 10.10.2000 due to heart attack



**Aurangzeb appointed himself sixth Mughal emperor on 31.7.1658. Killed his brother and imprisoned his father**

Muhi al-Din Muhammad known as Aurangzeb Alamgir I, an orthodox Sunni Muslim, third son of Emperor Shah Jahan, ruled Indian subcontinent for 50 years. Expanded the empire to its greatest extent. Aurangzeb was brilliant student, well educated in religious and military subjects. In 1658 he seized the throne after civil war against his brothers. He imposed jizya tax on non-Muslims, banned music and other arts considering them unIslamic, enforced Islamic law. This alienated Hindus, increased religious tensions. He was known for his austerity and simplicity. Weaved caps, copied Quran by hand for personal expenses. After his death in 1707 the Mughal Empire declined.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

## విశాఖపట్నం జిల్లా మహాసభ డిమాండ్

రాష్ట్రంలో సుదీర్ఘకాలం నుంచి పెండింగ్ లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు సమస్యలను తక్షణమే కూటమి ప్రభుత్వం పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు డిమాండ్ చేశారు. విశాఖపట్నంలో జులై 13వ తేదీ సింకా గ్రాండ్‌లో జరిగిన ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన విశాఖపట్నం యూనిట్ సర్వసభ్య సమావేశంలో ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2014 నుంచి ఆయా ప్రభుత్వాలు జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించలేదని దీనివల్ల ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒక ప్రభుత్వం టిడ్ కో ఇల్లు కేటాయించనున్నట్లు దరఖాస్తులు స్వీకరించగా మరో ప్రభుత్వం మూడు సెంట్లు స్థలాలు అందిస్తామని ఆన్ లైన్ లో దరఖాస్తులు తీసుకొని ఏమీ చేయలేదన్నారు. అలాగే అక్రిడేషన్,అటాక్స్ కమిటీలను తిరిగి పునరుద్ధరించాలని, ఇక 13 రాష్ట్రాలలో అమలు చేస్తున్న జర్నలిస్టుల పెన్షన్స్ స్కీంను ఆంధ్రప్రదేశ్ లో కూడా అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు అమలు చేసే వాటిలో ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న ఐదు ప్రధాన అంశాలపై ఈ కార్యవర్గ సమావేశంలో ప్రత్యేక తీర్మానాలు చేశామన్నారు . వీటిని త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను రాష్ట్ర కార్య వర్గంతో కలిసి నివేదిస్తామన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి తమ వంతు నిరంతరం కూడా కృషి చేస్తామన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు, అందరికి అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. గతంలో ఉన్న నిబంధనను తొలగించి అక్రిడేషన్లు జారీ ప్రక్రియను సులభతరం చేయాలన్నారు. రాష్ట్ర నాయకులు కొండబాబు మాట్లాడుతూ జర్నలిస్టులు సమస్యలు పరిష్కారానికి నిరంతరం తమ యూనియన్. రాజీ లేని పోరాటం సాగిస్తుందన్నారు. విశాఖ అర్బన్ అధ్యక్షులు పి నారాయణ మాట్లాడుతూ అనేక



దశాబ్దాలుగా జర్నలిస్టులుగా కొనసాగుతున్న వారికి వెంటనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. విశాఖ లో జర్నలిస్టుల హక్కు ల సాధన కోసం తాము నిరంతరం పోరాటం సాగిస్తున్నామన్నారు.సమావేశం లో రూరల్ అధ్యక్షులు వెంకటేష్, ఈశ్వర రావు, మధు, ఇరోతి ఈశ్వర్ రావు తదితరులు ప్రసంగించారు.

**విశాఖపట్నం జిల్లా నూతన కార్యవర్గం**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా సర్వసభ్య సమావేశం ఎన్నికలు రైల్వే న్యూ కాలనీలోని సింకా గ్రౌండ్‌లో జరిగాయి.ఏపీడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులుగా పోతుమహంతి నారాయణ్,కార్యదర్శిగా జి. శ్రీనివాసరావు, డిప్యూటీ సెక్రెటరీగా ఏ.సాంబశివరావు ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా డి. రవికుమార్, పి. సూర్యప్రసాద్ కోశాధికారిగా బి.సీతారామమూర్తి ఉపాధ్యక్షులుగా టి.కృష్ణమూర్తి నాయుడు, కె.సత్యనారాయణ,కే మురళీకృష్ణ,కే కృష్ణపాత్రో, ఎన్.రామకృష్ణ, బండారు శివప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా ఆర్ వరప్రసాద్, పిల్లా నగేష్ బాబు, గొడబ రాంబాబు, పి.నాగేశ్వరరావు, పక్కి వేణుగోపాల్, వై.రామకృష్ణ మరో 15 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సమావేశం మరియు ఎన్నికలకు ముఖ్య అతిథిగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆంజనేయులు ఎన్నికల పరిశీలకులుగా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, కొండబాబులు హాజరయ్యారు.




# స్థానిక పత్రికల సమస్యల పరిష్కారానికి కృషి

స్థానిక పత్రికల సమస్యలను పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ గట్టిగా కృషి చేస్తుందని ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని ఏపీ ఎన్జీవోల సంఘం కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా చిన్న,మధ్య, పీరియాడికల్స్ సంపాదకుల సమావేశం ఆగస్టు 3న జరిగింది.ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ స్థానిక పత్రికలకు అక్రిడేషన్లు,ప్రకటనలు, న్యూస్ ప్రింట్ వంటి సమస్యలు పరిష్కారానికి పాటుపడతామని ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో గట్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు.చిన్న,మధ్య, పీడియాడికల్స్ సంపాదకులు ఎవరైనా నిజంగా ఆర్థిక ఇబ్బందులకు లోనైతే వారి తరపున 1250 రూపాయలు మెడిక్లెయిమ్ చెల్లిస్తానని హామీ ఇచ్చారు.స్థానిక పత్రికల సంపాదకుల సమస్యలను తనవిగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ స్థానిక పత్రికల సంపాదకుల అసోసియేషన్ ను కొత్త కార్యవర్గం ఒకటి రెండు రోజులలో ఏర్పాటు చేస్తామని చెప్పారు.ప్రతి ఒక్కరి సమస్య తమవిగా భావించి వాటిని పరిష్కరించేందుకు పాటుపడతామని హామీ ఇచ్చారు. త్వరలో డెస్క్ జర్నలిస్ట్ ల అసోసియేషన్ కూడా ఫెడరేషన్ కు అనుబంధంగా ఏర్పాటు చేస్తామని గంట్ల శ్రీను బాబు ఈ సందర్భంగా ప్రకటించారు.. రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం మేరకు, కొంతమంది డెస్క్ జర్నలిస్టులు వినతి మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు..వారి సమస్యలు పరిష్కారం కోసం తమ వంతు కృషి చేయడం జరుగుతుంది అన్నారు..ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుజేఎఫ్ కార్యదర్శి జి. శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి రవికుమార్,పి.ఎస్. ప్రసాద్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ. సాంబశివరావు ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్ ఇతర ప్రతినిధులు బండారు శివప్రసాద్,కె మురళీకృష్ణ,ఎన్.రామకృష్ణ గొడబ రాంబాబు, పక్కి వేణుగోపాల్ చింతా ప్రభాకరరావు, సురేష్ పట్నాయక్, నగేష్, కృష్ణమూర్తి నాయుడు కె కృష్ణపాత్రో, కిషోర్, నర్సింగరావు, సత్యనారాయణ, త్రినాథ్ రవిశంకర్, కె. వి. శర్మ తదితరులు పాల్గొన్నారు.పలువురు సంపాదకులు తమ తమ అభిప్రాయాలను ఈ సందర్భంగా తెలియజేసారు.




# విజయసాయిరెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం

రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి  వివిధ ఛానళ్లు, పత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టుల పట్ల అనుచితంగా వ్యాఖ్యలు  చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్,  ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్లు తీవ్రంగా ఖండించాయి. విశాఖపట్నంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మీడియాలో పనిచేసే జర్నలిస్టులను తూలనాడడం ఎంతమాత్రం సమంజసం కాదని ఫెడరేషన్ భావిస్తున్నది. పెద్దల సభలో సభ్యులుగా ఉండి ఒక కమిటీకి చైర్మన్ గా వ్యవహరిస్తూ ఒక ప్రాంతీయ రాజకీయ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా ఉన్న వ్యక్తి వ్యక్తిగత దూషణలకు పాల్పడడం,  కించపరిచే వ్యాఖ్యలు చేయడం, మీడియాలో పనిచేసే వ్యక్తుల పట్ల  చులకన భావం తో కూడిన వ్యాఖ్యలను చేయడం విచారకరం.  రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి జర్నలిస్టుల పట్ల చేసిన వ్యాఖ్యలపై తగిన చర్య తీసుకోవాలని కోరుతూ ఫెడరేషన్  రాజ్యసభ  చైర్మన్‌కు లేఖ పంపించింది. మహిళలకు సంబంధించిన అంశాలు, వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన అంశాలు ప్రస్తావించే సందర్భంలో మీడియా సంయమనంతో వ్యవహరించాలని, వృత్తి  విలువలకు భంగం కలిగించని రీతిలో  వ్యవహరించాలని మీడియా సంస్థలకు, జర్నలిస్టులకు విజ్ఞప్తి చేసింది.




**పలు జిల్లాల్లో నిరసన**

రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి జజర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలపై పలు జిల్లాల్లో ఆందోళన వెల్లువెత్తింది. కాకినాడ, ఒంగోలు, విశాఖపట్నం జిల్లాలతో పాటు పలుచోట్ల జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కాకినాడలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఒంగోలులో వివిధ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు.



# వాడుక భాషకు ప్రామాణికత ఉండదు

**మాతృభాషలో విద్యాబోధన అవసరం**

**చంద్రం స్మారక ఉపన్యాసంలో ఉమామహేశ్వరరావు**

సమాజంలో ఎక్కువమంది విద్యావంతులు అంతర్జాలంలో వివిధ భాషలు వాడుతున్న పరిస్థితుల్లో వాడుక భాషకు ప్రామాణికత ఉండాలని నిర్దేశించలేమని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు జి ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. విశాలాంధ్ర వ్యవస్థాపక సంపాదకులు, ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరు, స్వాతంత్ర సమరయోధులు మద్దుకూరి చంద్రశేఖరరావు 50వ వర్ధంతిని పురస్కరించుకొని జులై 26వ తేదీ “పత్రికల్లో వాడుక భాష–ధోరణులు” అనే అంశంపై ఆయన స్మారకోపన్యాసం చేశారు. విశాలాంధ్ర సంపాదకులు ఆర్‌వి రామారావు అధ్యక్షతన విజయవాడలోని చంద్రం బిల్డింగ్ లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నేడు పత్రికల భాషలో సమన్వయం వచ్చిందన్నారు. విషయం, విలేకరి సామాజిక వర్గం, చదివే వాళ్ళ నేపథ్యంపై పత్రికా భాష ఆధారపడి ఉంటుందన్నారు. భాషా నియమాలు ఎన్ని ఉన్నా ప్రాచుర్యం పొందిన పదాలనే వాడుతుంటారని చెప్పారు. ఇంటికి అని మాత్రమే వాడతామని ఇంటికు అని వాడబోమని అన్నారు. పదాల్లో మొదటి అచ్చు తర్వాత వచ్చే అక్షరాలను నిర్ణయిస్తుందన్నారు. అందువల్ల స్వర సమీకరణాన్ని మార్చలేమని తెలిపారు. భాషను ఎంతో సంక్లిష్టంగా మాట్లాడగలిగిన రాసే భాష సామాన్య పద్ధతిలోనే ఉంటుందన్నారు. అర్థాన్ని అవగతం చేసుకుని అడ్డం వచ్చేదాన్ని త్యజించాలన్నారు. ఎనక వెనుక, ఈపు వీపు, సాధారణంగా ఇలా మాట్లాడే పదాలు చరాంశంలో ఉన్నాయని అన్నారు. తెలుగు భాషలో మహాప్రాణాలు వినియోగించే అవసరం తగ్గిందన్నారు. వార్తాపత్రికల భాషలో మహాప్రాణాలు నకారాలు స్థిరంగా ఉన్నాయని చెప్పారు. పదాలు, వ్యాఖ్యలు, అర్థం వీటికి తేడాలు ఉన్నాయన్నారు. తెలుగు భాషకు బదులు ఇంగ్లీషు, సంస్కృత పదాలు వాడటం జరుగుతుందన్నారు. కర్మ, కర్త ఆధారంగా వ్యాఖ్యలు చేస్తామని క్రియతో పని ఉండదన్నారు. నామ వాచకాలకు, క్రియా పదాలకు సమన్వయం ఉండాలన్నారు. వ్యాకరణాన్ని నిర్ణయించేది అర్థం మాత్రమే అన్నారు. భాషాంశాలు సామాజిక చరాంశాలతో ఆధారపడి ఉంటుందన్నారు. విద్యాస్థాయి, వృత్తి, నివసించే ప్రాంతాన్ని బట్టి భాష ఉంటుందన్నారు. “కుబేరులైపోతారు” వంటి పదాన్ని విభజిస్తే అర్థాలు వేరుగా ఉంటాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు పత్రికలు చదువుతున్న పరిస్థితుల్లో తెలుగు భాష వినియోగం పెరగాలన్నారు. ‘అందువల్ల’ వంటి ప్రాచీన పదాలకు బదులు ‘దీనివల్ల’ అనే ఆధునిక పదాలు వినియోగించాలన్నారు. సూపర్ మార్కెట్‌లో ఉండే వివిధ బ్రాండ్ల వస్తువులపై ఇంగ్లీషులో ఉండే సూచికలను తెలుగులో ముద్రించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనాభా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నిర్ణయిస్తుందని ఎక్కువ మంది వినియోగించే భాషపై ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంటుందన్నారు. మాతృభాషలో విద్యాబోధన జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచంలో ఎక్కడ విజ్ఞానం ఉన్నా అన్నీ తెలుగులో అనువాదం చేసి తక్కువ ధరకు ప్రజలకు అందించాలని సూచించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

## వాడుక భాషకు ప్రామాణికత ఉండదు

(15వ పేజీ తరువాయి)

మాట్లాడుతూ సాహిత్య కళా రంగాల్లో తమకున్న ప్రావీణ్యాన్ని కమ్యూనిస్టు పార్టీకి అనుసంధానం చేసిన నాయకుడు మద్దుకూరి చంద్రం అని కొనియాడారు. 1951-56 మధ్యకాలంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారని చెప్పారు. జైభారత్, స్వతంత్ర భారత్, ప్రజాశక్తి, విశాలాంధ్ర పత్రికలకు సంపాదకులుగా పనిచేశారని విశాలాంధ్ర ఉన్నంతకాలం చంద్రం పేరు చిరస్థాయిగా ఉంటుందన్నారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి చైర్మన్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ అన్ని రంగాలు విచ్ఛిన్నం అవుతున్నందున చంద్రం అడుగుజాడలను అనుసరించేందుకు పునరంకితం అవుదాం అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో జరిగే కన్వర్ యాత్ర ద్వారా అదే మంచిదని యువతను ప్రలోభ పెట్టే విధంగా కుల, మత విభజన చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రముఖుల వ్యక్తిగత జీవిత విశేషాలను నేటి యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి కోశాధికారి జి ఓబులేసు మాట్లాడుతూ చంద్రం జీవితాన్ని మూడు విధాలుగా అర్థం చేసుకోవాలన్నారు. పత్రికా సంపాదకులుగా తెలుగు జర్నలిజానికి పితామహునిగా నిలిచారన్నారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి పని చేశారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమాల్లో పార్టీ పొలిట్ బ్యూరోలో సభ్యులుగా పనిచేశారని వివరించారు. సభకు అధ్యక్షత వహించిన విశాలాంధ్ర సంపాదకులు ఆర్.వి.రామారావు మాట్లాడుతూ భాషపై నిష్ట ఉండాలన్నారు. మాట్లాడడానికి, రాయడానికి తేడా ఉంటుందన్నారు. చరిత్ర, భౌగోళిక అంశాలు తెలిసి ఉంటే భాష అర్థం అవుతుందన్నారు. పత్రికల్లో ఇంగ్లీష్ పదాలు వాడడానికి కారణం తెలుగు రాకపోవడం అని చమత్కరించారు. మద్దుకూరి చంద్రం కుమార్తె మంజరి మాట్లాడుతూ తెలుగు భాష పట్ల ప్రభుత్వం తప్పులు చేస్తున్నదని అన్నారు. పార్టీ ఉద్యమాలు చరిత్ర నేటి తరానికి తెలియజేయడం కోసం విశాలాంధ్ర పత్రికను పటిష్టం చేయడానికి కమ్యూనిస్టు పార్టీ చొరవ తీసుకోవాలని కోరారు. ముందుగా మద్దుకూరి చంద్రం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విశాలాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కూన అజయ్ బాబు అతిథులకు స్వాగతం పలికారు. న్యూస్ ఎడిటర్ మోదుమూడి మురళీకృష్ణ వందన సమర్పణ చేశారు. సభ ప్రారంభానికి ముందు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర నాయక్, కోశాధికారి ఆర్ పిచ్చయ్య అభ్యుదయ గీతాలు ఆలపించి ప్రేక్షకులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ మేనేజర్ పి హరినాథ్ రెడ్డి వేదికపై ఆసీనులయ్యారు. పాత్రికేయులు, సాహితీవేత్తలు, కమిటీ నేతలు ప్రజా సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**విశాఖపట్నంలో ఆగస్టు 3న జరిగిన చిన్నపత్రికల సమావేశ దృశ్యం**

# సాంస్కృతిక పునరుజ్జీవనంలో చంద్రం పాత్ర

చంద్రం గారితో దాదాపు 40 సంవత్సరాలుగా నాకు పరిచయం ఉంది. మేమంతా ఒక రాష్ట్ర కమిటీలో ఉన్నప్పటికీ ఒక పెద్దగా మేము ఆయనను గౌరవిస్తూ ఉండే వారం. ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు పార్టీకి పునాది రాయి వేసిన వారిలో వారు ఒకరు. సుందరయ్య, కంభంపాటి సత్యనారాయణ, చలసాని వాసుదేవరావు మొదలగువారితో పాటు చంద్రం గారు కూడా రాష్ట్రంలో కమ్యూనిస్టు ఉద్యమానికి పునాది వేశారు. అప్పటినుంచి వారి జీవితాన్ని కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేశారు. నిస్వార్థంగా, నిరాడంబరంగా వారు సేవ చేశారు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన తీసుకువచ్చిన ప్రత్యేకతలు ఉన్నాయి. అనేకమంది యువకులు జాతీయోద్యమంలో పాల్గొన్న వారు చాలామంది మన రాష్ట్రంలో కమ్యూనిస్టు ఉద్యమంలో ఉన్నారు. వారందరికీ కూడా జాతీయోద్యమం మంచి సంప్రదాయాలు నందువల్ల వారు స్వయంగా ఆకలింపు చేసుకొని కమ్యూనిస్టు ఉద్యమంలోకి వాటన్నింటినీ తీసుకువచ్చారు.

తెలంగాణ ప్రాంతం నుంచి కూడా అక్కడ జాతీయోద్యమానికి నాయకత్వం వహించిన వారందరూ కూడా దాదాపు నూటికి 90 మంది కమ్యూనిస్టు ఉద్యమంలోకి వచ్చారు. రావి నారాయణరెడ్డి, ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, సర్వభట్ల రామనాథం, దేవులపల్లి వెంకటేశ్వరరావు ఇత్యాదులందరూ కూడా జాతీయోద్యమం నుంచి వచ్చిన వారే. వీరందరూ కమ్యూనిస్టు ఉద్యమంలోకి 1940 ప్రాంతంలో వచ్చారు. కానీ చంద్రం గారు 1934 ప్రాంతంలోనే వచ్చారు. ఒకానొక సందర్భంలో మన దేశ ప్రయోజనాలు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం ప్రయోజనాలు వీటి రెంటికి మధ్య ఏదో వైరుధ్యం ఉన్నట్టు కనపడింది గాని వాస్తవంలో అర్థం చేసుకుంటే వైరుధ్యం లేదు. కానీ ఆ సందర్భాలలో కమ్యూనిస్టు ఉద్యమం శైశవదశలో ఉన్నప్పుడు ఆ రెండింటికి వైరుధ్యం లేనటువంటి విషయం సిద్ధాంత రూపంలో ఒప్పుకోవడం జరిగింది కానీ ఆచరణలో దానిని అన్వయించుకోవడంలో అనేక ఒడిదుడుకులు వచ్చాయి.

సోవియట్ పై నాజీ దాడి జరిగినప్పుడు నాజీ సైన్యాలు చాలా ఉధృతంగా అనుకొని విధంగా మార్చుకోవైపు పరిగెత్తుకుంటూ వస్తూ ఉంటే అంటే దాదాపు ఒక నెలలోనే మాస్కో దగ్గరకు వచ్చి చేసినప్పుడు అసలు సోబియేట్ యూనియన్ ఉంటుందా? పోతుందా అని అనిపించినప్పుడు ఆ సందర్భంలో కాంగ్రెస్‌లో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ వంటి ప్రముఖులు కాంగ్రెస్ ఉద్యమంలో అంతర్జాతీయతను తర్వాత




ప్రజాస్వామ్యం సంప్రదాయాలను ఫాసిస్ట్ వ్యతిరేక సంప్రదాయాలను నెలకొల్పినటువంటి వారు చాలామంది బాధపడ్డారు కానీ కొంతమంది కాంగ్రెస్ నాయకులు మాత్రం ఉల్లాసంగా సోవియట్ యూనియన్ పోతోందంటే ఏదో మంచి జరుగుతుందనే అనుకున్నారు ఆనాడు యువకులుగా ఉన్న మేము అందుకు ఆగ్రహం చెందినా మాట వాస్తవం సోబియాటి యూనియన్ను కాపాడాలి మరోవైపు దేశ స్వార్థంతోద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలి. ఈ రెండింటిని సమన్వయం చేసుకోవడం కష్టమైంది ఆ సమయంలో దీనిని సమన్వయం చేయడానికి చంద్రం గారు చాలా తోడ్పడ్డారు మొత్తం మీద ఆంధ్రా యూనిట్ లోని మేమందరం చంద్రంగారు చేసిన సమన్వయానికి ఒప్పుకున్నాం. సోవియట్ యూనియన్ జీవన్మరణ పోరాటంలో ఉన్నప్పుడు మాకు జాతీయవాదులు వ్యతిరేకంగా ఉన్నప్పుడు ఏమి చేయాలా అన్న సమస్య మాకు ఎదురైంది కాట్రగడ్డ మధుసూదనరావు వంటి పెద్దలు కొందరు మాకు సలహాలు చెప్పేవారు. అటువంటి వారు చేసేది తప్పే కానీ వారిని పంచమాంగ దళం అని అనకూడదు అని వారు చెబుతుండేవారు.

వారితో మేము ఒప్పుకున్నాం. వారు పొరబడిన దేశభక్తులు అంతే. అప్పుడు చంద్రం గారి నాయకత్వం అన్న మేము ఆ విధంగానే నిర్ణయానికి వచ్చాం. కానీ కేంద్రం నుంచి వ్యాసాలు మాకు వేరే విధంగా వచ్చాయి. సుభాష్ చంద్రబోస్ ఏజెంట్ అని జయప్రకాష్ నారాయణ పైన కూడా అదే విధమైన వ్యాసం వచ్చింది. చంద్రంగారి సలహా ప్రకారం

ఆయన నాయకత్వం కింద ఈ వ్యాసాన్ని ఆనాటి పార్టీ పత్రిక ప్రజాశక్తిలో ప్రచురించడానికి మేము నిరాకరించాం. అప్పుడు మమల్ని అందరిని కేంద్రానికి పిలిచారు. నేను చంద్రంగారు, బసవపునయ్య కడియాల గోపాలరావు బొంబాయి వెళ్లాం. తీరా మేము అక్కడికి వెళ్లేసరికి హిందూ ముస్లిం మతకలహాలు జరుగుతున్నాయి. అప్పుడు మాకు ఒక్క క్షణం కూడా ఉండబుద్ధి పుట్టలేదు. మా కళ్ళ ఎదుట ఎదుటనే హత్యాకాండ జరుగుతుంటే ఏమి చేయలేని పరిస్థితిలో ఇక్కడ ఉండడం అనవసరం మన ప్రాంతానికి వెళ్లిపోదాం అనుకున్నాం. పార్టీ కేంద్రం వారు చివరకు మాకు నిర్ణయం ఇచ్చారు. దాని ప్రకారం ఒక వ్యాసం తరువాత మరొక వ్యాసం కేంద్రం వారు పంపిన విధంగా ప్రచురించాం. ముందు బోసు మీద వ్యాసం వేసాం. తరువాత జయప్రకాష్ నారాయణ మీద అనంతరం రంగా మీద వేశాం. దానితో విజయవాడ వీధులు రణరంగంగా మారాయి. దానితో వాలంటీర్లను పెట్టుకొని మీటింగ్‌లో నిర్వహించాల్సిన పరిస్థితులు వచ్చాయి. నాకు ఇటువంటి వాటిలో అప్పుడు పెద్ద అనుభవం లేదు. కానీ చంద్రంగారి నాయకత్వం కింద బోసు తదితరులను అలా అనడం పొరపాటని భావించాం కానీ మాకు ఆనాడు అంత తాహతు లేదు. ఆనాడు బొంబాయి నుంచి మేము బయలుదేరే సమయానికి హిందూ ముస్లింల కలహాలలో ఏ క్షణంలో ఎవరు పొడుస్తారా అన్న పరిస్థితి. నలుగురు నాలుగు పక్కల నుంచి స్టేషనుకు వచ్చాము. స్టేషన్ ప్లాట్‌ఫారం మీద కూడా ముస్లింలను పొడుస్తున్నారు. ఎందుకంటే అక్కడ ముస్లింలకు బలం లేదు. మేము పంచలు కట్టుకున్నాం కనుక మమ్మల్ని ఎవరు ఏమి అనలేదు. చంద్రంగారి ఆదర్శ గుణగణాలు గురించి తెలిసిన వారు చాలామంది ఉన్నారు. ఆయన గురించిన స్మృతులు చాలా ఉన్నాయి. నేను కొన్నిటిని ప్రస్తావిస్తున్నాను. ఇంకా చాలా ఉన్నాయి. లెనిన్ జీవితంలో ఏ గొప్ప గుణగణాలు ఉన్నాయని మనం చదువుకున్నామో చంద్రంగారిలో అలాంటి గుణగణాలు అన్నింటినీ మేము చూడగలిగాము. ఇంత పెద్ద జీవితంలో ప్రతి వ్యక్తి ఏవో కొన్ని పొరపాట్లు చేస్తూనే ఉంటారు. ఏ పొరపాట్లు చేయరని నేను అనుకోను. చంద్రంగారు చనిపోయిన తర్వాత మరోసారి ఆయనతో నాకు గల నలభైయేళ్ళ సహచర జీవితాన్ని ఒకసారి పరిశీలించి చూసినప్పుడు నాకు ఏమీ దొరకలేదు. మానవునికి అనేక అపేక్షలు ఉంటాయి. ఆ విధంగా ఉండడం తప్పు కాదు. వాటిని సాధించడానికి తప్పుడు పరిస్థితులు అవలంబిస్తే అది తప్పు. ఈ 40 ఏళ్ల సాన్నిహిత్య జీవితంలో ఆయనలో ఎటువంటి స్వార్థం కాని లేదా ఉద్యోగ అపేక్ష వంటివి నాకు ఎక్కడా కనపడలేదు. మా నలుగురిలో అంటే సుందరయ్య గారు, నేను, చంద్రంగారు, బసవ పున్నయ్యగార్లలో ఎవరు ఎక్కడికి వెళ్లాలి ఏ బాధ్యతలు వహించాలన్నప్పుడు సుందరయ్యగారు బసవపూర్ నియోజక పార్లమెంటులోనూ నన్ను శాసనమండలిలోనూ ఉండమన్నారు. చంద్రంగారు రాజ్యసభకు వెళ్లాలన్న ప్రతిపాదన వచ్చింది. కానీ చంద్రంగారు నేను ఎందుకయ్యా దాంట్లో కేవిల్ నరసింహారావును పంపితే ఉపయోగపడుతుందన్నారు. ఆ ప్రకారంగానే కేవిల్ నరసింహారావుగారు అప్పుడు రాజ్యసభకు వెళ్లారు. అది రైల్వే పనివాళ్ల ఉద్యమానికి ఉపయోగపడింది. అలా మొదటి నుంచి పార్లమెంటరీ ప్రజాస్వామ్య సంస్థలలో పదవులకు అట్టి వ్యామోహానికి దూరంగా ఉంటూ వచ్చారు. ఇట్టి వ్యామోహం నేడు కమ్యూనిస్టు ఉద్యమంలో లేకపోయింది. పార్టీ ఐక్యత కోసం చంద్రంగారి కృషి, క్రమశిక్షణ విషయంలో ఆయనకు ఆయనే అందవేసిన చేయి. ఏ ఒక్క సమయంలో కూడా ఆయన పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించలేదు. పార్టీ ఐక్యతను కాపాడడం కోసం చంద్రంగారు చాలా కృషి చేశారు. రాష్ట్ర కమిటీలో తీవ్ర అభిప్రాయ బేధాలు వచ్చినప్పుడు చంద్రంగారు ఏదో విధంగా సర్ది ఆయన అభిప్రాయాలను కూడా పక్కన పెట్టుకొని రాష్ట్ర కమిటీని ఐక్యంగా ఉంచడానికి కృషి చేశారు. ఆ రోజులలో జైళ్లలో కూడా బేధాభిప్రాయాలు వచ్చాయి. నాలుగు గోడల మధ్య ఒకరినొకరు చూసుకునే పరిస్థితి లేనప్పుడు అది కడలూరు జైలు అనుకుంటా అప్పుడు ఆ జైలులో ఉన్న చంద్రంగారు చాలా ఐక్యంగా నిర్వహించారు. సామాన్య పార్టీ సభ్యునిగా చంద్రంగారి జీవితం నాయకుడు అన్నవాడు సామాన్య పార్టీ సభ్యునిగా ఉండడం చాలా కష్టసాధ్యమైన విషయం. కానీ చంద్రంగారు మాత్రం అది సాధ్యమని ఆచరణలో రుజువు చేశారు. ఎందుకంటే నాయకునిగా ఉన్నవాడిని తొలగించినప్పుడు అనేక అవలక్షణాలు ప్రదర్శించిన వారు ఉన్నారు. అసలు అటువంటివారు నాయకత్వంలో ఇన్నాళ్లు ఎలా ఉన్నారా అని అనిపించేటట్లు ప్రవర్తించినవారు ఉన్నారు. కానీ పార్టీలో ముఠాతత్వం వచ్చిన తరువాత చంద్రంగారు ఒక నిర్ణయానికి వచ్చారు. ఇక తాను పార్టీని ఐక్యంగా ఉంచలేను ముఠాతత్వంలో పాల్గొనలేనని రాష్ట్ర కార్యవర్గం కౌన్సిల్‌లో చెప్పారు. అప్పుడు తన భార్య పేరు మీద ఉన్న కొద్దిపాటి భూమిని అమ్మి తన పేరు మీద ఉన్న భూమిని ఎప్పుడో పార్టీకి ఇచ్చివేశారనుకోండి, కర్నూలు జిల్లా వెళ్లి అక్కడ కొంత భూమి కొని సాగుచేసి స్వయంగా దున్ని ఆ విధంగా వ్యవసాయం చేసుకుంటూ అక్కడ చిన్న పార్టీ యూనిట్‌ను నిర్మించారు. అందులో సామాన్య పార్టీ సభ్యులుగా ఉంటూ క్రమశిక్షణయుతంగా తన జీవితాన్ని గడిపారు. ఇది మన అందరికీ శిరోధార్యం.

**(1974 ఆగస్టు 22న విశాలాంధ్ర కార్యాలయంలో జరిగిన మద్దుకూరి చంద్రంగారి సంస్మరణ సభలో నాటి సిపిఐ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు చేసిన ప్రసంగ సంక్షిప్త పాఠం)**




# ప్రభుత్వ దృష్టికి జర్నలిస్టుల సమస్యలు

రాష్ట్రంలో జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ఎపిడబ్ల్యుజెఎఫ్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. విశాఖపట్నంలో జులై 26న సింకా గ్రాండ్‌లో నిర్వహించిన ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల విశాఖపట్నం జిల్లా శాఖ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం జర్నలిస్టులకు టిడ్కో ఇళు ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అయితే ఆ ప్రక్రియ వేర్వేరు కారణాలుతో ముందుకు సాగలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోకుండా ఆఖరి నిమిషంలో ప్రతీ జర్నలిస్టుకు మూడుసెంట్లు ఇళ్ల స్థలం కేటాయిస్తామని చెప్పి దరఖాస్తులు స్వీకరించిన తరువాత పట్టించుకోలేదన్నారు. ఏళ్ల తరబడి జర్నలిస్టుల ఇంటి కల నెరవేరకపోవడం విచారకరమన్నారు. అలాగే అక్రిడేషన్లు, అటాక్స్ కమిటీలు పునరుద్దరించడంతో పాటు అన్ని సంఘాలకు ఆయా కమిటీల్లో ప్రాతినిధ్యం కల్పించాలని తాము కోరుతున్నామన్నారు. ఆయా విషయాలను తమ రాష్ట్ర కార్యవర్గం ద్వారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు నివేదించనున్నట్లు శ్రీసుబాబు చెప్పారు. ఇప్పటికే వివిధ శాఖలకుచెందిన మంత్రులను కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించడం జరిగిందన్నారు. ఏపివర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా శాఖ అధ్యక్షులు పి. నారాయణ్, కార్యదర్శి జి.శ్రీనివాసరావులు మాట్లాడుతూ విశాఖ పరిధిలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అలాగే పెండింగ్ సమస్యలను గుర్తించి తక్షణమే వాటిని పరిష్కరించేందుకు తమ పరిధి మేరకు ప్రయత్నిస్తా మన్నారు. అన్ని పండుగల నిర్వహణతో పాటు జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో ఫెడరేషన్ కార్యవర్గం ప్రతినిధులు ఏ. సాంబశివరావు, రవి కుమార్ పితాని ప్రసాద్. రామకృష్ణ, శివ ప్రసాద్, ఎం ఎస్సార్ తదితరులు పాల్గొన్నారు.

**ఏపి బ్రాడ్ కాస్ట్ విశాఖపట్నం నూతన కార్యవర్గం**

సమావేశం అనంతరం ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. తొలుత జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్నికల అధికారి) గంట్ల శ్రీనుబాబు నామినేషన్లు స్వీకరించారు. వాటిని పరిశీలించిన అనంతరం నూతన కార్యవర్గాన్ని శ్రీనుబాబు నారాయణ్‌లు ప్రకటించడం జరిగింది. బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా ఇరోతి ఈశ్వరరావు (మెట్రో టీవి), డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పి.నర్సింగరావు (టి.వి.9), కార్యదర్శిగా కె.మధన్ (విన్యూస్) ఉపాధ్యక్షులుగా అనురాధ (హెచ్ ఎమ్ టివి), నాయుడు (సాక్షి), కె.బాబూరావు (టి.వి 9), ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పి.భాస్కర్ (ఈటివి), మళ్ల దేవత్రినాధ్ (వైజాగ్ విజన్), నాయుడు (విడిజిటల్), కోశాధికారిగా సిహెచ్ రాజశేఖర్ (ఏబిఎన్), సంయుక్త కోశాధికారిగా ఏ.సురేష్ (విడిజిటల్), జాయింట్ సెక్రటరీలుగా ఏ.శేషు (టివి-5), కోరాడ శశిభూషణరావు (సాక్షి) బి.రాజు (వీడియో జర్నలిస్టు), బి.రాము (విటివి), కార్యవర్గ సభ్యులుగా జిఆర్ ఎస్ రమేష్, ఎన్.నెలరాజు, , గోపీనాథ్, బి.అప్పలనాయుడు తదితరులను ఎన్నుకోవడం జరిగింది.



# ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుల మొబైల్ నంబర్లు

**శ్రీకాకుళం జిల్లా**

1. ఇచ్ఛాపురం – **బి. అశోక్ (టీడీపీ)** మొబైల్ :83320-05999
2. పలాస – **గౌతు శిరిషా ( టీడీపీ)** మొబైల్ :94409-07070
3. టెక్కలి – **కె. అచ్చెన్నాయుడు(టీడీపీ)** మొబైల్ :94401-96777, 76809-76699
4. పాతపట్నం– **ఎం.గోవిందరావు(టీడీపీ)** మొబైల్ :91000-88889
5. శ్రీకాకుళం – **జి.శంకర్ (టీడీపీ)**మొబైల్ : 94401-05565
6. ఆముదాలవలస–**కె.రవికుమార్ (టీడీపీ)** 94401-95672
7. ఎచ్చెర్ల – **ఎన్. ఈశ్వరరావు( బిజేపీ)** 97013-33666
8. నరసన్నపేట– **బి.రమణమూర్తి( టీడీపి)** మొబైల్ : 94401-95589, 78933-32589
9. రాజాం– **కె.మురళీమోహన్ (టీడీపీ)** 94401-95888
10. పాలకొండ– **ఎన్.జయకృష్ణ(జనసేన)** 90001-41892

**విజయనగరం జిల్లా**

11. కురుపాం– **టి.జగదీశ్వరీ (టీడీపీ)** 73825-11528
12. పార్వతీపురం–**బి.విజయ్ చందర్ (టీడీపీ)** 89712-62728
13. సాలూరు – **జి.సంధ్యారాణి(టీడీపీ)** 94916-99633
14. బొబ్బిలి –**ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (టీడీపీ)** 96765-36666
15. చీపురుపల్లి– **కె.కళావెంకట్రావు (టీడీపీ)** 98480-22344
16. గజపతినగరం– **కె.శ్రీనివాస్ (టీడీపీ)** 91771-12349
17. నెల్లిమర్ల– **లోకం నాగమాధవి(జనసేన)** 94408-03905
18. విజయనగరం–**పి.అదితి విజయగజపతి రాజు( టీడీపీ)** మొబైల్ : 95021-87305
19. ఎస్.కోట– **కె.లలితాకుమారి(టీడీపీ)** మొబైల్ : 94905-57209, 98485-58711

**విశాఖపట్నం జిల్లా**

20. భీమిలి– **గంటా శ్రీనివాసరావు(టీడీపీ)** 95422-22222
21. విశాఖ(తూర్పు)**వి.రామకృష్ణబాబు (టీడీపీ)** 93931-20999
22. విశాఖ(దక్షిణం) **సి. హెచ్.వంశీకృష్ణ (జనసేన)** 96526-95555
23. విశాఖ(ఉత్తరం)**పి.విష్ణుకుమార్ రాజు (బిజేపీ)** 98481-98111
24. విశాఖ(పడమర) **పి.జి.వి.నాయుడు (టీడీపీ)** 98491-14022
25. గాజువాక–**పి.శ్రీనివాసరావు(టీడీపీ)** మొబైల్ : 99892-55775, 99893-55775
26. చోడవరం– **కె.ఎస్.ఎన్.రాజు(టీడీపీ)** మొబైల్ :98853-81234, 97058-70586
27. మాడుగుల–బి. సత్యనారాయణమూర్తి (టీడీపీ) 99084-46666
28. అరకు– **రాగం మత్స్యలింగం(వైసీపీ)** మొబైల్ :94419-69239, 63011-61445
29. పాడేరు– **ఎం.విశ్వేశ్వరరాజు(వైసీపీ)** 85000-45524
30. అనకాపల్లి–**కె.రామకృష్ణ(జనసేన)** 80190-36999
31. పెందుర్తి–**పి.రమేష్ బాబు(జనసేన)** 99894-69999
32. యలమంచిలి–**ఎస్.విజయకుమార్** 93931-11717(జనసేన)
33. పాయకరావుపేట– **వి.అనిత(టీడీపీ)** 80994-88888
34. నర్సీపట్నం– **సి.హెచ్.అయ్యన్నపాత్రుడు (టీడీపీ)** 98498-50869

**తూర్పుగోదావరిజిల్లా**

35. తుని– **వై దివ్య (టీడీపీ)** 94907-60462
36. ప్రత్తిపాడు– **వి.సత్యప్రభ(టీడీపీ)** 99497-66667
37. పిఠాపురం– **కె.పవన్ కళ్యాణ్ (జనసేన)** 93813-09696
38. కాకినాడరూరల్ –**పి వెంకటేశ్వరరావు (జనసేన)** 98484-38888
39. పెద్దాపురం– **ఎన్.చినరాజప్ప(టీడీపీ)** 98481-60743
40. అనపర్తి– **ఎన్.రామకృష్ణారెడ్డి(బిజేపీ)** 98491-36484
41. కాకినాడసిటీ–**వి.వెంకటేశ్వరరావు (టీడీపీ)** 98481-62223
42. రామచంద్రాపురం–**వి.సుభాష్ (టీడీపీ)** 95344-44999
43. ముమ్మిడివరం– **డి.సుబ్బరాజు(టీడీపీ)** 98496-34777
44. అమలాపురం–**ఎ.ఆనందరావు(టీడీపీ)** 99896-38567
45. రాజోలు–**డి.వరప్రసాద్ (జనసేన)** 99495-55757
46. పి.గన్నవరం–**జి.సత్యనారాయణ(జనసేన)** 83749-52689
47. కొత్తపేట–**బి.సత్యానందరావు(టీడీపీ)** 98492-43777, 80082-43777
48. మండపేట– **వి.జోగేశ్వరరావు(టీడీపీ)** 98493-99999
49. రాజానగరం–**బి.బాలకృష్ణ(జనసేన)** 93849-99999
50. రాజమండ్రిసిటీ– **ఎ.శ్రీనివాస్ (టీడీపీ)** 98663-17039
51. రాజమండ్రిరూరల్–**జి.బుచ్చయ్య చౌదరి(టీడీపీ)** 98480-32405
52. జగ్గంపేట–**జె.నెహ్రూ(టీడీపీ)** 98499-62444
53. రంపచోడవరం–**ఎం.శిరిషాదేవి(టీడీపీ)** 85008-88143

పశ్చిమగోదావరిజిల్లా

54 కొవ్వూరు- **ఎం.వేంకటేశ్వరరావు(టీడీపీ)** 94405-06107, 80966-36666

55.నిడదవోలు- **కె.దుర్గేష్ (జనసేన)** 91128-99999

56. ఆచంట- **పి. సత్యనారాయణ(టీడీపీ)** 96813-33666

57.పాలకొల్లు- **ఎన్.రామానాయుడు(టీడీపీ)** 92477-31129

58.నరసాపురం- **బి.నాయకర్ (జనసేన)** 98480-25665

59.భీమవరం-**పి.రామాంజనేయులు(టీడీపీ)** 94408-06789

60. ఉండి- **కె. రఘురామకృష్ణంరాజు(టీడీపీ)** 90009-11111

61.తణుకు- **బి.రాధాకృష్ణ (టీడీపీ)** 80081-85141

62.తాడేపల్లిగూడెం- **బి.శ్రీనివాస్ (జనసేన)** 95154-95555, 91829-53379

63.ఉంగుటూరు- **పి.ధర్మరాజు(జనసేన)** 98666-45559

64.దెందులూరు- **సి.హెచ్.ప్రభాకర్ (టీడీపీ)** 98486-76777

65.ఏలూరు -**బి.రాధాకృష్ణయ్య(టీడీపీ)** 98481-84688

66. గోపాలపురం- **ఎం.వెంకట్రాజు(టీడీపీ)** 96663-33356

67.పోలవరం- **సి.హెచ్.బాలరాజు(జనసేన)** 89789-89476, 91103-62916

68.చింతలపూడి-**ఎస్.రోషన్ కుమార్(టీడీపీ)** 99963-68999

కృష్ణాజిల్లా

69.తిరువూరు- **కె.శ్రీనివాసరావు(టీడీపీ)** 99597- 45625, 99085- 25014

70. నూజివీడు- **కె.పార్థసారధి(టీడీపీ)** 96983-59999

71.గన్నవరం- **వై.వెంకటరావు(టీడీపీ)** 97882-34567

72.గుడివాడ- **వి.రాము (టీడీపీ)** 99631-90000, 99666-07651

73.కైకలూరు- **కె.శ్రీనివాస్ (బిజేపీ)** 93933-44014

74.పెడన- **కె. కృష్ణప్రసాద్ (టీడీపీ)** 94909-09111

75. మచిలీపట్నం- **కె.రవీంద్ర(టీడీపీ)** 99851-22254

76. అవనిగడ్డ- **ఎం.బుద్ధప్రసాద్ (జనసేన)** 90594-80872

77. పామర్రు- **వి.కుమార్ రాజా(టీడీపీ)** 97059-12243

78.పెనుమలూరు- **బోడేప్రసాద్ (టీడీపీ)** 93939-39567, 94400-44567

79.విజయవాడ(వెస్ట్)-**వైఎస్ చౌదరి(బిజేపీ)** 98490-67333

80.విజయవాడ(సెంట్రల్)-**బి.ఉమా మహేశ్వర రావు ( టీడీపీ)** 98490-81314

81.విజయవాడ(ఈస్ట్)-**జి.రామమోహన్ (టీడీపీ)** 98481-20700

82.మైలవరం-**వి.కృష్ణప్రసాద్ (టీడీపీ)** 98499-81990

83.నందిగామ- **తంగిరాల సౌమ్య(టీడీపీ)** 99630-17009

84.జగ్గయ్యపేట- **శ్రీరామతాతయ్య(టీడీపీ)** 98481-85349

గుంటూరు

85. పెద్దకూరపాడు-**బాష్యం ప్రవీణ్(టీడీపీ)** 98497-42399

86.తాడికొండ- **టి.శ్రవణ్ కుమార్ (టీడీపీ)** 99484-36725

87.మంగళగిరి- **ఎన్.లోకేష్ (టీడీపీ)** 0863-2499999

88.పొన్నూరు- **డి.నరేంద్రకుమార్(టీడీపీ)** 94406-02113

89.వేమూరు-**ఎన్.ఆనందబాబు(టీడీపీ)** 98662-37201

90.రేపల్లె- **ఎ.సత్యప్రసాద్ (టీడీపీ)** 99120-77777

91.తెనాలి- **ఎన్.మనోహర్ (జనసేన)** 98490-00006

92.బాపట్ల- **వి.నరేంద్రవర్మ(టీడీపీ)** 98498-15566

93. పత్తిపాడు- **బి.రామాంజనేయులు(టీడీపీ)** 93469-97223

94.గుంటూరు(వెస్ట్)-**జి.మాధవి(టీడీపీ)** 81423-91919

95.గుంటూరు(ఈస్ట్)**ఎం.డి.నసీర్ అహమ్మద్ (టీడీపీ)** 78934-44999

96.చిలకలూరిపేట-**పి.పుల్లారావు(టీడీపీ)** 97012-74747

97.నరసరావుపేట- **అరవింద్ బాబు(టీడీపీ)** 94910-00666

98.సత్తెనపల్లి- **కె.లక్ష్మీనారాయణ(టీడీపీ)** 97034-51313

99.వినుకొండ-**జి.వి.ఆంజనేయులు(టీడీపీ)** 96666-66222

100.గురజాల- **వై.శ్రీనివాసరావు(టీడీపీ)** 98493-35955

101.మాచర్ల- **జె. బ్రహ్మారెడ్డి (టీడీపీ)** 73372-05696

ప్రకాశం జిల్లా

102.యర్రగొండపాలెం-**టి.చంద్రశేఖర్ (వైసీపీ)** 90000-02522

103.దర్శి- **బి.శివప్రసాద్ రెడ్డి(వైసీపీ)** 94402-22666

104.పర్చూరు- **వై.సాంబశివరావు(టీడీపీ)** 79956-78789

105.అద్దంకి- **జి. రవికుమార్ (టీడీపీ)** 98485-25717

106.చీరాల-**ఎం.మాలకొండయ్య(టీడీపీ)** 98669-55599

107.సంతనూతలపాడు-**బి.విజయ్ కుమార్ (టీడీపీ)** 98490-02244

108.ఒంగోలు- **డి.జనార్ధనరావు (టీడీపీ)** 99481-99999

109.కందుకూరు- **ఐ.నాగేశ్వరరావు(టీడీపీ)** 94919-01999

110. కొండెపి- **డి.బి.వి.స్వామి (టీడీపీ)** 98491-94903

111. మార్కాపురం-**కె.నారాయణరెడ్డి(టీడీపీ)** 80083-33399

112.గిద్దలూరు- **ఎం.అశోక్ రెడ్డి (టీడీపీ)** 98663-97578

113.కనిగిరి- **ఎం.నరసింహారెడ్డి(టీడీపీ)** 98496-01555

నెల్లూరు జిల్లా

114.కావలి- **బి.వి.కృష్ణారెడ్డి (టీడీపీ)** 93935-56677, 94402-76337

115. ఆత్మకూరు- **ఎ.రామనారాయణరెడ్డి (టీడీపీ)** 98490-48855
116.కొవ్వూరు- **వి.ప్రశాంతిరెడ్డి (టీడీపీ)** 98856-75999
117.నెల్లూరుసిటీ- **పి.నారాయణ(టీడీపీ)** 98481-72501
118.నెల్లూరు రూరల్-**కె.శ్రీధర్ రెడ్డి(టీడీపీ)** 85579-99999
119.సర్వేపల్లి- **ఎస్.చంద్రమోహన్ రెడ్డి (టీడీపీ)** 98492-54699
120.గూడూరు-**పి.సునీల్ కుమార్ (టీడీపీ)** 94926-38259
121.సూళ్ళూరుపేట-**ఎన్.విజయశ్రీ(టీడీపీ)** 62810-22770
122.వెంకటగిరి- **కె.రామకృష్ణ (టీడీపీ)** 99480-68888
123.ఉదయగిరి-**కె.సురేష్ (టీడీపీ)** 73867-00136

**కడప జిల్లా**

124.బద్వేల్ **-దాసరి సుధ(వైసీపీ)** 99491-02655
125.రాజంపేట-**ఎ.అమర్ నాథ్ రెడ్డి(వైసీపీ)** 94402-69858
126.కడప- **ఆర్.మాధవి(టీడీపీ)** 93921-73066
127.రైల్వేకోడూరు- **ఎ.శ్రీధర్ (జనసేన)** 76748-51621
128. రాయచోటి- **ఎం.ప్రసాద్ రెడ్డి (టీడీపీ)** 63610-27470
129.పులివెందుల- **వైఎస్ జగన్ మోహన్ రెడ్డి (వైసీపీ)** 98499-04123
130.కమలాపురం-**పి.కె.చైతన్యరెడ్డి(టీడీపీ)** 99893-45678
131.జమ్మలమడుగు-**సి.హెచ్.ఆదినారాయణ రెడ్డి (బిజేపి)** 94402-00688, 98666-24081
132.పొద్దుటూరు-**ఎన్ వి.రెడ్డి (టీడీపీ)** 99590-43173
133.మైదుకూరు-**పి.ఎస్.యాదవ్ (టీడీపీ)** 98490-41183

**కర్నూలు జిల్లా**

134.ఆళ్ళగడ్డ- **బి.అఖిలప్రియ(టీడీపీ)** 95022-48888
135.శ్రీశైలం- **బి.రాజశేఖర్ రెడ్డి(టీడీపీ)** 98490-28989
136.నందికొట్కూరు-**బి.జయసూర్య(టీడీపీ)** 94942-16868
137. కర్నూలు- **టి.జి.భరత్(టీడీపీ)** 98483-59999
138.పాణ్యం-**జి.చరితారెడ్డి(టీడీపీ)** 94406-13164
139.నంద్యాల- **ఎన్.ఎం.డి.ఫరూక్ (టీడీపీ)** 98496-99920
140.బనగానపల్లె-**బి.సి.జనార్ధనరెడ్డి(టీడీపీ)** 94944-94944
141.డోన్ - **కె.ఎస్.ప్రకాశ్ రెడ్డి(టీడీపీ)** 94901-31222
142.పత్తికొండ- **కె.ఇ.శ్యామ్ కుమార్ (టీడీపీ)** 94945-45999
143.కొడుమూరు-**బి.దస్తగిరి(టీడీపీ)** 99669-24175, 91823-09879
144.ఎమ్మిగనూరు- **బి.జె.ఎన్.రెడ్డి(టీడీపీ)** 76590-00999
145.మంత్రాలయం-**బి.బి.నాగిరెడ్డి(వైసీపీ)** 98852-47399
146.ఆదోని- **వి.పార్థసారధి(బిజేపీ)** 93999-50105, 97661-10018
147.ఆలూరు-**పి.విరూపాక్షి(వైసీపీ)** 94415-35837

**అనంతపురం జిల్లా**

148.రాయదుర్గం- **కె.శ్రీనివాస్ (టీడీపీ)** 94415-88999
149.ఉరవకొండ-**పి.కేశవ్ (టీడీపీ)** 98480-32984
150.గుంతకల్లు-**జి.జయరాం(టీడీపీ)** 98499-39171
151.తాడిపత్రి- **జెసి.అస్మితారెడ్డి(టీడీపీ)** 94400-66030
152.సింగనమల- **బి.శ్రావణిశ్రీ(టీడీపీ)** 99893-50505
153.అనంతపురం-**డి.ప్రసాద్ (టీడీపీ)** 97042-02233
154.కళ్యాణదుర్గం-**ఎ.సురేష్ బాబు(టీడీపీ)** 98441-23334
155.రాప్తాడు-**పి.సునీత (టీడీపీ)** 97044-79333
156.మడకశిర-**ఎం.ఎస్.రాజు (టీడీపీ)** 94417-07776, 79890-20749
157.హిందూపురం-**ఎన్.బాలకృష్ణ(టీడీపీ)** 97044-00123
158.పెనుకొండ- **ఎస్.సవిత(టీడీపీ)** 94406-10201
159.పుట్టపర్తి- **పి.సింధూరరెడ్డి (టీడీపీ)** 70950-35397
160.ధర్మవరం-**సత్యకుమార్ యాదవ్ (బిజేపీ)** 98105-09999
161.కదిరి-**కె.వెంకటప్రసాద్ (టీడీపీ)** 90009-99090

**చిత్తూరు జిల్లా**

162.తంబళ్ళపల్లి- **పి.ద్వారకానాథరెడ్డి (వైసీపీ)** 94910-30313, 88776-12345
163.పీలేరు- **ఎన్.కిషోర్ కుమార్ రెడ్డి(టీడీపీ)** 94402-73001, 83746-60805
164.మదనపల్లి-**ఎం.షాజహాన్ బాషా(టీడీపీ)** 94411-34944
165.పుంగనూరు-**పి.రామచంద్రారెడ్డి(వైసీపీ)** 90101-58888, 90000-52222
166.చంద్రగిరి-**పి.వి.ప్రసాద్ (టీడీపీ)** 90001-88466
167.తిరుపతి- **ఎ.శ్రీనివాసులు(జనసేన)** 94402-22555
168.శ్రీకాళహస్తి-**బి.సుధీర్ రెడ్డి(టీడీపీ)** 98491-00000
169.సత్యవేడు-**కె.ఆదిమూలం(టీడీపీ)** 93937-30377
170.నగరి. **జి.భానుప్రకాష్ (టీడీపీ)** 97034-76666
171.జి.నెల్లూరు- **వి.ఎం.థామస్ (టీడీపీ)** 98411-65197
172.చిత్తూరు- **జి.జగన్ మోహన్ (టీడీపీ)** 99728-15559
173.పూతలపట్టు-**కె.మురళీమోహన్ (టీడీపీ)** 86397-50691, 80086-06007
174.పలమనేరు- **ఎన్.అమర్ నాథ్ రెడ్డి (టీడీపీ)** 94900-00909
175. కుప్పం- **ఎన్.చంద్రబాబునాయుడు (టీడీపీ)** 0863-2199993

**సేకరణ: ఎ.కొండబాబు**

రక్తం చిందేలా హింసించినా

# రక్తంలో ఇంకిపోయిన భావజాలం పోలేదు

– ప్రకాశ్

బుద్ధవరంలో 1948 జూన్ 1 న ఆయన్ని ఎస్.పి.థామస్ అరెస్ట్ చేసి, రహస్య సమాచారం చెప్పించడానికి స్పెషల్ ఆర్మ్ డ్ పోలీస్ చేత చిత్ర హింసలు పెట్టిస్తే "నువ్వు నాకు శత్రువు. నీకు చెప్పేదేంటి? " అంటూ స్పృహ కోల్పోయారు. అంతకు పూర్వం కూడా (1932 ఏప్రిల్ లో) వ్యష్టి సత్యాగ్రహం సందర్భంగా కరపత్రాలు పంచిన సందర్భంలో వైట్ సార్జెంట్( యూరోపియన్ కెప్టెన్ )కొట్టిన దెబ్బలకు నోటివెంట నురుగూ రక్తం కక్కుకుని చిత్రహింసలు అనుభవించారే కానీ తన మార్గాన్ని విడిచిపెట్టలేదు. ఆయనే ఆదర్శ విప్లవకారుడు శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు. ఆంధ్రదేశంలో కమ్యూనిస్ట్ పార్టీకి పునాదులు వేసినవారిలో సుందరయ్యగారూ, కంభంపాటి సత్యనారాయణగారూ వంటి ప్రముఖులతో పాటు ఈయన కూడా ఉన్నారు.

**తొలి అడుగులు** : 1928లో సైమన్ కమిషన్ కు నిరసన తెలపడానికి యువకులను సమీకరించడంతో తొలి అడుగు వేశారు. 1929లో గాంధీజీ ఆంధ్రప్రదేశ్ పర్యటన సందర్భంగా ఆయన చేసిన జాతీయోద్యమ ప్రబోధంతో ఉత్తేజితులయ్యారు. 1930లో సత్యాగ్రహం లోనూ, విదేశీవస్త్ర బహిష్కరణలోనూ పాల్గొనడం , హరిజనుల దేవాలయ ప్రవేశానికి కృషిచేయడం వంటివి గాంధీజీ ప్రభావంతో చేసిన చంద్రంగారు పుట్టింది కృష్ణా జిల్లా ,గుడివాడ తాలూకా వెంట్రప్రగడ లోని సామాన్య రైతుకుంటుంబంలో. చదివింది మెకానికల్ ఇంజనీరింగ్. తండ్రి సుబ్బయ్య తల్లి పూర్ణమ్మ.

**దిశను మార్చిన కమ్యూనిజం:** 1930–32 సం.లలో విప్లవకారుల పరిచయంతో మార్క్సిజాన్ని అధ్యయనం చేసి విడుదలైన వెంటనే రాష్ట్రంలో లికమ్యూనిస్ట్ ఉద్యమస్థాపనకు నడుంకట్టారు.

**సంపాదకత్వం:** 1937లో ఆ నాటి పార్టీ పత్రిక 'నవశక్తి' ప్రారంభమైనప్పటినుంచీ రెండవ ప్రపంచయుద్ధ కాలంలో ప్రభుత్వం నిర్బంధంగా పత్రికను మూసేసే వరకూ ,1939–42ల నాటి కమ్యూనిస్ట్ పార్టీ రహస్య పత్రిక 'స్వతంత్ర భారత్ ' కీ '1942–45 లనాడు వారపత్రికగా మొదలై 1946 లో దినపత్రికగా మారేవరకూ 'ప్రజాశక్తి'కీ 1952 నుంచి 1957 వరకూ ' విశాలాంధ్ర ' దినపత్రికకు సంపాదకత్వ బాధ్యతను నిర్వహించారు.

**జైలు జీవితమూ, శిక్షలూ:** ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని రాజమండ్రి సెంట్రల్ జైలులో 3 నెలలు కఠినశిక్ష అనుభవించారు. ఆ ఆతరువాత రహస్య కరపత్రాలు పంచినందుకు బుడమేరు పాయలలో వైట్ సార్జెంట్( యూరోపియన్ కెప్టెన్ ) చేతిలో హింసను అనుభవించి నోటినుంచి నురుగూ రక్తమూ కక్కుకున్నారు. అనంతరం గుడివాడ డెప్యూటీ కలెక్టరు విధించిన రెండేళ్ల కఠిన శిక్షను అనుభవించారు. ,వ్యష్టి సత్యాగ్రహంలో 2 ఏళ్ళూ ,1948 లో కొంతకాలం జైలు శిక్ష అనుభవించారు. 1939–42 మధ్య అజ్ఞాతవాసం గడిపారు.

**పార్టీ నిర్మాణంలో :** 1951 నుంచీ 1956 వరకూ రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిగా 1948 నుండి 51 వరకూ అఖిల భారత పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుగా 1964 నుండి 76 వరకూ రాష్ట్రసమితి సభ్యులుగా ,రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ఉన్నారు. ఆయన సతీమణి పుణ్యావతితో కలిసి 1968 లో మంగోలియా జాతీయ దినోత్సవాలకు హాజరై ,సోవియట్ యూనియన్ లో పర్యటించారు. పార్టీలో తీవ్ర అభిప్రాయభేదాలు వచ్చినపుడు ఐక్యతను కాపాడటానికి శాయశక్తులా కృషి చేశారు.

**సాహితీసేవ:** మార్క్సిస్టు దృక్పథంతో విమర్శ వ్యాసాలు రాయడంతో బాటు కందుకూరి,గురజాడ,చిలకమర్తి,గిడుగువంటి వారి సంప్రదాయాలను కమ్యూనిస్ట్ ఉద్యమం లోకి తీసుకురావడంలో చంద్రం గారు ప్రముఖ పాత్ర నిర్వహించారు

**పార్లమెంటరీ ప్రజాస్వామ్య పదవులపట్ల అనాసక్తి:** 1962 లో చంద్రంగారిని రాజ్యసభకు పంపాలన్న ప్రతిపాదనను ఆయన వ్యతిరేకించారు.

పార్టీలో ముఠా తత్త్వం వచ్చాక తానేమీ చేయలేని పరిస్థితిలో కర్నూలు జిల్లాలో కొంతభూమి కొని (తనభూమిని ఎప్పుడో పార్టీకిచ్చేశారు) వ్యవసాయం చేసుకుంటూ అక్కడే చిన్న పార్టీ యూనిట్ని నిర్మించారు.

"నేడుమనం బూర్జువా ప్రజాస్వామ్యంలో ఉన్న పరిస్థితుల్లో ప్రతి కమ్యూనిస్ట్ కూడా చంద్రం గారి గుణగణాలను సదా దృష్టిలో పెట్టుకున్నట్టయితే మనకు ఈ బూర్జువా ప్రజాస్వామ్యంలో ఉన్న పంకిలం అంటకుండా మనం కాపాడుకోగలుగుతాం" ...."నాయకుడన్నవాడు సామాన్యపార్టీ సభ్యుడుగా ఉండటం చాలా కష్టం. కానీ చంద్రంగారు అది సాధ్యమని ఆచరణలో రుజువు చేసారు" అన్నారు చంద్ర రాజేశ్వరరావు గారు

ఈ విషయాలు "చంద్రం వ్యాసావళి" అనే పుస్తకం లోవి.

**(మద్దుకూరి చంద్రశేఖరంగారి వర్ధంతి సందర్భంగా)**


# పత్రికా స్వేచ్ఛ హరించడం తగదు

విశాఖలోని డెక్కన్ క్రానికల్ కార్యాలయంపై తెలుగు మహిళ టీ ఎస్ ఎన్ ఎఫ్ కార్యకర్తలు దాడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్యంలో పత్రికా కార్యాలయాలపై దాడులు సరి కాదని ఎన్ఎజె కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్‌లు తీవ్రంగా ఖండించారు.

విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై ఎంతోకాలంగా వార్తలు వస్తున్నాయని, అటువంటిది తాజాగా ఒక వార్త తమకు వ్యతిరేకంగా వచ్చిందంటూ డెక్కన్ క్రానికల్ కార్యాలయంపైకి వెళ్లి బోర్డులను ధ్వంసం చేసి , తగుల పెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని, పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఇటువంటి సంఘటనలను సమర్థించరని అన్నారు.. విశాఖలోని డెక్కన్ క్రానికల్ కార్యాలయంపై రాళ్లు విసిరి, సంస్థ బోర్డును తగులబెట్టడ-ం కార్యాలయంలో పని చేస్తున్న వారిని భయాందోళనలకు గురి చేయడం మంచి విధానం కాదన్నారు. ఇది పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడి అన్నారు. ఈ దాడికి పాల్పడిన బాధ్యులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు భవిష్యత్తులో జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# డెక్కన్ క్రానికల్ పై దాడికి ఖండన

విశాఖపట్నం లో డెక్కన్ క్రానికల్/ ఆంధ్రభూమి పై టీడీపీ వర్గీయులు జరిపిన దాడిని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకట్రావ్, జి ఆంజనేయులు ఒక ప్రకటన విడుదల చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై కూటమి యు టర్న్ అనే వార్తను ప్రచురించారని దాడి చేయడం సరైంది కాదన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు డెక్కన్ క్రానికల్ కార్యాలయంలోకి రాళ్లు విసరడం, నేమ్‌బోర్డును ధ్వంసం చేయడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మీడియాపై ఇలాంటి దాడులను పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే డెక్కన్ క్రానికల్ పై జరిగిన ఈ దాడిని ఎపిబిజెఎ రాష్ట్ర నాయకులు కె మునిరాజ్, వి శ్రీనివాసరావులు తీవ్రంగా ఖండించారు..






**అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో ఉన్న పాణ్యం నియోజకవర్గ ఫెడరేషన్ నాయకుడు సత్యనారాయణకు పరామర్శించిన ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి టి.మద్దులేటి**



# డెక్కన్ క్రానికల్ కార్యాలయంపై దాడి హేయం

విశాఖపట్నం డెక్కన్ క్రానికల్ కార్యాలయంలోకి ప్రవేశించి ఆస్తుల ధ్వంసానికి కారుకులైన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ గుండా రామకృష్ణ అన్నారు. మార్టేరు శ్రీలక్ష్మి వరహన్న సింహ స్వామి కళ్యాణ మండపంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ సమావేశం గుండా రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డెక్కన్ క్రానికల్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య అన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు సంబంధించి డెక్కన్ క్రానికల్ పత్రికలో వచ్చిన కథనానికి డెక్కన్ కార్యాలయంలో తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్‌కు చెందిన కొంతమంది వ్యక్తులు వచ్చి కార్యాలయం ప్రవేశద్వారం అద్దాలు పగలగొట్టి పేపర్ నేమ్ బోర్డును తగలబెట్టడం దారుణమన్నారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన మహిళా జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయాన్ని కారుకులైన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆధునిక ప్రపంచంలో ఎక్కడ ఏమి జరుగుతుందో ఏ ఏ పరిణామాలు సంభవిస్తున్నాయో ఆర్థిక రాజకీయ సమాజం సాంకేతిక విషయాలు అర్థం చేసుకోవడానికి పత్రికలు వార్తా చానల్లో మీడియా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈనాడు విలేఖరులు ఆర్థికంగానూ వృత్తి పరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాజ సేవ కోసం నిరంతరం పోరాడుతున్న ప్రభుత్వ పరంగా మాత్రం ఎటువంటి చేయూత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయపరంగా జర్నలిస్టులు నిరంతరం ఎన్నో దాడులను బెదిరింపులు ఎదుర్కొంటున్నారన్నారు. పత్రికా స్వేచ్ఛ ప్రతి సమాజానికి వ్యక్తి జీవనానికి అత్యంత కీలకమైంది అన్నారు. పత్రికా స్వేచ్ఛను నియంత్రించడం అంటే ఆ సమాజాన్ని అంధకారంలోకి నెట్టేయడమే అని వాపోయారు. జర్నలిస్టులకు సంక్షేమం రక్షణ కల్పించడంలో పాత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టులకు కొత్త ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి విలేకరికి అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, హెల్త్ ఇన్సూరెన్స్, మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయరాజును ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ విలేఖరులు వి విజయ్ కుమార్, పి మోహన్ రావు, జి రాజశేఖర్, ఎన్ సుబ్బరాజు, కే వెంకటేశ్వర్లు, టి శేఖర్, వి జయరాజు, జి సాల్మన్ దొర, టి రాంబాబు, ఎన్ విజయ రాజు, కే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం పొడిగింపు

రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పథకాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ 12.07.2024న జీవో యం.యస్ నెం. 82 ను జారీ చేసింది.

జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనుకోని అనారోగ్యం సంభవించిన ప్రతిసారి 2 లక్షల రూపాయల వరకు విలువ చేసే వైద్యసేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తరహాలో వైద్య సేవలు పొందవచ్చున్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్యసేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత ఓపీ సేవలు పొందవచ్చుని ఆమె వివరించారు. అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకునే అవకాశం ఉంది. www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు 1250 రూపాయలు చెల్లించి 31.03.2025 వరకు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలన్నారు. Head of Account: 8342-00-120-01-03-001-001 DDO Code: 2703-0802-003.

**ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు జత చేయవలసిన కాపీలు:**


1. ఒరిజనల్ చలానా 2. అక్రిడిటేషన్ జిరాక్సు 3. హెల్త్ స్కీమ్ దరఖాస్తు 4. కుటుంబ సభ్యుల ఫోటోలు, ఆధార్ కార్డుల కాపీలను సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం లేదా ఆయా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, కార్యాలయంలో పనివేళల్లో అందజేయాల్సిందిగా కోరడమైనది. అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు

# జర్నలిస్ట్ సుబ్బరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం

## ఎంఎల్ఏ జోగేశ్వరరావు చేయూత



మండపేట: ఇటీవల అనారోగ్యంతో మరణించిన మండపేట ప్రజాశక్తి విలేకరి పి.సుబ్బరాజు కుటుంబానికి 20వేల రూపాయలు మండపేట ఎంఎల్ఏ వేగుళ్ళ జోగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల పెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో పది వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును అందజేయడంతో ఎంఎల్ఏ జోగేశ్వరరావు కూడా మరో 10 వేల రూపాయలను ఇస్తున్నట్లు ప్రకటించి సుబ్బరాజు కుటుంబానికి అందజేశారు. సోమవారం మండపేట శాసన సభ్యుల క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ లు మాట్లాడుతూ సుబ్బరాజు యూనియన్ క్రియాశీలక సభ్యులుగా పని చేశారన్నారు. అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబం వీధిన పడిందన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నగదు అందజేయడంతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనారోగ్యానికి గురైతే జర్నలిస్టులకు 5 వేల రూపాయలు, దురదృష్టవశాత్తు మరణిస్తే 10 వేల రూపాయలు వారి కుటుంబాలకు అందజేయడం జరుగుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఫెడరేషన్ నిరంతరం పని చేయడం అభినందనీయమని, ఫెడరేషన్ కార్యక్రమాలకు నావంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు పుర్రె త్రినాథ్, గునిపే శోభన్ బాబు, కె.సత్య, మండపేట నియోజకవర్గ అధ్యక్షులు ఒమేష్, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు. 8/7




# చికాగో డౌన్ టౌన్ టూరు..బోటుపై షికారు!

## ఏ క్రేజీ టూరిస్ట్ ఇన్ 'విండ్ సిటీ'..

ఎ.అమరయ్య

చికాగో డౌన్ టౌన్.. చూడచక్కని వాడ. నిద్ర పోని జాణ. పర్యాటకానికి పుట్టిల్లు, రంగుల కలలకి, కళలకి మెట్టిల్లు. 2024 జూన్ 28.. శుక్రవారం సాయంత్రం.. వాతావరణం మనసు దోచేస్తోంది. మిచిగన్ లేక్ లేలేత సూర్య కిరణాలతో మిలమిల మెరుస్తోంది. నీటి కుదుపులకు పడవలు అటూ ఇటూ తొణికిసలాడుతున్నాయి. తెరలు తెరలుగా వస్తున్న అలలకు నీళ్ల మీద పడే ఎండ మెరుపులు కళ్ల మీద పడి తళుక్కున మెరుస్తూ కనువిందు చేస్తున్నాయి. అప్పుడే కురిసి వెలిసిన వానకు వీధులు తడితడిగా ఉన్నాయి.

మా ఆర్కిటెక్చర్ టూర్ సాయంత్రం 8 గంటలకు. బాటా కంపెనీ రేట్ల మాదిరిగా పెద్దోళ్లకు 49.95 డాలర్ల టికెట్. పిల్లలకైతే 26.95 డాలర్లు. పన్నులు అదనం. మొత్తం 75 నిమిషాల టూరు. షోర్ లైన్ సంస్థ వారి బోట్. వాళ్లు చెప్పినట్టే 15 నిమిషాల ముందే బోట్ డెక్ పైకి చేరాం. డౌన్ టౌన్ అందాలు మిస్ కాకుండా కళ్లారా చూసేందుకు వీలుగా డెక్ పై ఎడమ వైపు కూర్చున్నాం. చికాగో చరిత్ర, డౌన్ టౌన్ గొప్పతనాన్ని చెప్పేందుకు ఓ 25 ఏళ్ల అమ్మయి (టూరిస్ట్ గైడ్) మైకు పట్టుకుంది.

కిందో అంతస్తు, పైనో అంతస్తు ఉండేలా ఉండే బోట్ లో జనాన్ని కూర్చోబెట్టుకుని డౌన్ టౌన్ ఆకాశ హర్మ్యాలను చూపించే- స్కైలైన్ క్రూయిజ్- రెండు చోట్ల నుంచి బయలుదేరుతుంది. ఒక పాయింట్ నేవీ పియర్, రెండోది మేము బయలుదేరిన మిచిగన్ ఎవెన్యూ. ఇది డౌన్ టౌన్ మధ్యలో ఉంది. సరిగ్గా 8 గంటలకు మేమెక్కిన పడవ కదిలింది.

టూర్ గైడ్ గా ఉన్న అమ్మాయి నోటి నుంచి గంగా ప్రవాహంలో మాటల జడి సాగుతోంది. సరస్సుకు ఏవైపున ఏయే అందాలు, ఆకర్షణలు, కన్నెత్తి చూస్తే తప్ప లెక్కించలేనన్ని అంతస్తులున్న అందమైన భవనాలు, పేరున్న రెస్టారెంట్లు, సంగీత కచేరీలు జరిగే ఆడిటోరియంలను చూడమంటూ ఆమె మనకు చెబుతోంది. "ది విండీ సిటీ" చికాగో మిచిగాన్ సరస్సు ఒడ్డున ఉంది. మొదటి సారి చూసేవాళ్లను మురిపిస్తుంది. మరోలోకంలోకి తీసుకువెళుతోంది. ఒక యాత్రికుడు ఏమి కోరుకుంటాడో, ఏమి తెలుసుకోవాలనుకుంటాడో ఆ గైడ్ వివరిస్తూ చికాగో సిటీ చరిత్రను చెబుతుంటుంది.

**మా ప్రయాణం ఇలా మొదలైంది...**

మిచిగన్ ఎవెన్యూ నుంచి కదిలిన పడవ వెళ్తూ ఉంటే పైన వంతెనలపై ఉండే వాళ్లు, చుట్టుపక్కల రెస్టారెంట్లలో ఉండే వాళ్లు చేతులూపుతూ 'ఎంజాయ్' 'ఎంజాయ్' అని అరుస్తూ చేతులూపుతున్నారు. చికాగో ఆకాశ హర్మ్యాలు ఒకదాన్ని మించి ఒకటి పోటీ పడుతుంటాయి. చూసే వాళ్లను ఉక్కిరి బిక్కిరి చేస్తుంటాయి. ప్రతి మలుపులో ఉండే ప్రముఖ స్కై స్కాపర్లు, వాటిని ఎప్పుడు, ఎవరు కట్టారో, ఎక్కడెక్కడి నుంచి ఆర్కిటెక్టులు వచ్చారో, దేనికంత ఖర్చయిందో గైడ్ చెబుతుంటుంది.

మా బోటు బయలుదేరి వంద అడుగులు పోయిందో లేదో మా కుడి పక్కన ట్రంప్ టవర్స్ కన్పించింది. అమెరికాలో అతిపెద్ద భవనాల్లో ఇదొకటి. 98 అంతస్తులు. 2005 మార్చిలో మొదలు పెట్టి 2009 జనవరి మూడున ఈ 423.1 మీటర్ల ఎత్తున్న భవనాన్ని కట్టారు. దుబాయిలోని బుర్జ్ ఖలీఫా తర్వాత ఈ భవనం మూడోదిగా ఉంటుందట. న్యూయార్క్ టవర్స్ పై ఉగ్రవాదుల దాడితో భయపడ్డాడంట గాని లేకుంటే ప్రపంచంలోనే ఎత్తైన భవనాన్ని కట్టాలని డోనాల్డ్ ట్రంప్

ప్రకటించి 2001 తర్వాత సర్దుకున్నాడట.

ఈ టూర్ మొదట్లో మనకు కనిపించదు గాని అసలు ఎత్తైన భవనం విల్లీస్ టవర్. గతంలో సియర్స్ టవర్ అని పిలిచేవారు. ఇది 110-అంతస్తుల ఆకాశహర్మ్యం. ఎత్తు 1,451 అడుగులు లేదా 442.3 మీటర్లు. 1974లో పూర్తయింది. 1998 వరకు విల్లీస్ టవర్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం.

ఈ సిటీని చూసినప్పుడు మనకు చప్పున విజయవాడ గుర్తుకొస్తుంది. సిటీలో మనకూ మూడు కాలువలున్నాయి. అయితే ఏమీ చేయలేకపోయామనుకోండి. ఏమైనా, సిటీ మధ్యలో సరస్సులుండీ అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి మాదిరి 'ఏమి హాయిలే హలా' అంటూ పాటలు పాడుకుంటూ పడవలో ముందుకు పోతూ ఉంటే దాని లెక్కే వేరు, కిక్కే వేరు.

మొత్తానికి లేక్ మిచిగాన్ మీదుగా ముందు ఉత్తరం వైపు తీసుకువెళ్లారు. అక్కడ పడవ యూటర్న్ తీసుకునేలోగా ఫోటోలు తీసుకోమన్నారు. బోట్ మొదటి అంతస్తులో ఉన్న బార్లోకి వెళ్లి కావాల్సినవి కొనుక్కోమన్నారు. అవసరమున్నోళ్లని రెస్ట్ రూమ్స్ వాడుకోమన్నారు.

## గ్రేట్ చికాగో ఫైర్-1871..

చికాగో ఎన్నో చారిత్రక ఘటనలకు నెలవు. ఈవేళ మనం అనుభవిస్తున్న 8 గంటల పని దినానికి రక్తాన్ని చిందించి అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా మిగిలిన- మేడే-కి చికాగోలోని హేమార్కెట్ లో జరిగిన రక్తపాతమే నిదర్శనమే. మన వివేకానందుడు ఆధ్యాత్మిక చేసింది ఈ డౌన్ టౌన్ లోనే. ఇలా ఎన్నో చరిత్రాత్మక, సంగీత సంఘటనలను చికాగో తన కడుపుతో దాచుకుంది.

20వ శతాబ్దంలో ఎంత పేరుగాంచిందో 19వ శతాబ్దంలో అంతటి విషాదాన్నీ చవిచూసింది. 1871 అక్టోబర్ 8న జరిగిన ఘోర అగ్నిప్రమాదం (గ్రేట్ చికాగో ఫైర్) చికాగో ప్రాభవం కోల్పోయేలా చేసింది. దాదాపు 300 మంది కాలిబూడదయ్యారు. మూడు రోజుల పాటు మంటలు ఎగిసిపడుతూనే ఉన్నాయి. దాదాపు 9కి.మీ మేర 17,000 భవంతులు బుగ్గిపాలయ్యాయి. లక్ష మంది బజారుపాలయ్యారు. అసలు ఈ అగ్ని ప్రమాదం ఎక్కడ మొదలైందో ఆ భవనమున్న ప్రాంతాన్ని ఈ టూర్ లో మనం చూడవచ్చు. సిటీ సెంటర్‌కు నైరుతి ప్రాంతంలోని ఓ బిల్డింగ్ లో మంటలు చెలరేగాయి. ఇప్పుడా భవనాన్ని కూల్చి ఆ ప్లేస్ లో కొత్తదాన్ని కట్టారు. ఈ అగ్ని ప్రమాదం నుంచి అనేక పాఠాలు నేర్చుకున్న తర్వాతి తరాలు మళ్లీ అటువంటి అవకాశం లేకుండా కొత్తవాటిని కడుతున్నారు. ఆ సందర్భంలో బ్రిటన్ ఇచ్చిన విరాళంతో చికాగో పబ్లిక్ లైబ్రరీ ఏర్పాటైందట. చికాగో తనను తాను పునర్నిర్మించుకోవడానికి, డైనమిక్ ఇమేజ్‌ని ప్రదర్శించడానికి ఆ అగ్నిప్రమాదం కారణమైందట.

ఇక్కడి దాకా ప్రతి భవనం గురించి చెప్పిన గైడ్.. కాసేపు అలుపు తీసుకునేలా బోట్ పశ్చిమం వైపు మళ్లుతుంది. అక్కడో మూడు నిమిషాలు ఆగుతుంది. ఫోటోలు తీసుకోమన్నారు. ఒక్కరే వెళ్లిన వారికి బోట్ స్టాఫ్ పోటోలు తీసుకోవడంలో సాయపడతారు.

**చికాగో లూప్ అంటే..**

ఇక, పశ్చిమం వైపు నుంచి దక్షిణం వైపుగా నదిలో పడవ ప్రయాణం సాగుతుంది. ఈ నది మొత్తాన్ని ది లూప్ - చికాగో లూప్- అంటుంటారట. సౌత్ లూప్, వెస్ట్ లూప్, నార్త్ లూప్ ఇలా.. పైన వంతెనలు, నడిచి చూడడానికి వీలుగా ఏర్పాట్లు వంటివి కూడా ఉన్నాయి. మా పడవ దక్షిణం వైపు మళ్లిన తర్వాత ఆ గైడ్ చికాగో కి ఆ పేరు ఎలా వచ్చిందో చెప్పడం మొదలు పెట్టింది.

**చికాగో అనే పేరు ఎలా వచ్చిందంటే...**

ఇల్లినాయిస్ స్టేట్ లో పెద్ద నగరం చికాగో. చికాగో లేదా మిచిగన్ నది ఒడ్డున ఉంది. దాదాపు 2.75 మిలియన్ల జనాభా. అమెరికాలో మూడో అతిపెద్ద నగరం. విస్తీర్ణంలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రోపాలిటన్ ప్రాంతం. 1837లో అమెరికా సంయుక్త రాష్ట్రాలలో విలీనమైంది. 19వ శతాబ్దం మధ్యలో జెట్ స్పీడ్ తో అభివృద్ధి చెందింది. ఈ నగరానికి ఆ పేరెలా వచ్చిందనే దానిపై బోలెడన్ని కథలున్నాయి. బాగా వాడుకలో ఉన్న ఓ కథనం ప్రకారం షెకాగో అనే సిటీ ఉండేదని, అది మిచిగన్ నదిలో మునిగిపోయిందని, ఆ నది ఒడ్డునే మళ్లీ ఈ నగరాన్ని కట్టి ఈ పేరు పెట్టారనేది ఆ కథ.

ఇంకో కథనం ప్రకారం.. అసలు పేరు "షికాక్వా" అని అదే తర్వాత చికాగో గా మారింది. చికాగో నది ముఖద్వారం చుట్టూ ఉన్న ప్రాంతాన్ని స్థానికులు "షికాక్వా" అని పిలుస్తారట. వాస్తవానికి ఈ పదం చిక్వాగో లేదా చికాగౌవా అనే పదం నుంచి పుట్టిందట. దీనర్థం వెల్లుల్లి (ఉల్లి కాదు). శాస్త్రీయ నామం అల్లియం ట్రైకోకమ్. ఫ్రెంచ్ పదం ఐల్ సావేజ్. చికాగోకి దక్షిణాన మిచిగాన్ సరస్సు ఉంటుంది. దాని పరివాహక ప్రాంతంలో స్థానికులు చాలా ఎక్కువగా వెల్లుల్లి పండించేవారు. దాంతో ఆ ప్రాంతాన్ని చికాగౌవా గా పిలిచేవారు. కాలక్రమంలో అది చికాగో మారినట్టు చరిత్ర చెబుతోంది.

## మొదట అడుగుపెట్టింది ఫ్రెంచ్ వారే..

1671లో నికోలస్ పెరోట్ ఈ ప్రాంతంలో అడుగు పెట్టిన మొదటి యూరోపియన్. ఫ్రెంచ్ అన్వేషకులు జాక్వెస్ మార్క్వేట్, లూయిస్ జోలియెట్ ఆయన్ను అనుసరించారు. 1780లలో జీన్ బాటిస్ట్ పాయింట్ డు సేబుల్ 1780లలో మొదటి శాశ్వత నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఈ ప్రాంతంలో స్థిరపడిన మొదటి స్థానికేతరుడు అతనే అంటారు. 1673లో ఇక్కడికి రావడం ప్రారంభించిన ఫ్రెంచ్ వారు చికాగౌ అని రాశారు. 1690ల ప్రాంతంలో ఫాదర్ గ్రేవియర్ రికార్డు

చేసిన దాని ప్రకారం ఈ పదాన్ని స్థానికులు వారి మియామీ భాషలో చికాగో గా పలికేవారు. 1830ల తర్వాత మున్సిపాలిటీగా మారింది. అంతర్యుద్ధం తర్వాత అభివృద్ధి చెందడం ప్రారంభించింది.

బోట్ పశ్చిమ వైపు సాగి కొంత దూరం వచ్చాక మనకు ఓ పెద్ద ఆడిటోరియం కనిపిస్తుంది. దానిపేరే ఆడిటోరియం థియేటర్. నేషనల్ హిస్టారికల్ ల్యాండ్‌మార్క్. వినూత్న నిర్మాణమట. ప్రపంచంలోనే మహదానందమైన అద్భుతమైన డిజైన్లలో ఇదొకటని పేరు. ఫెర్డినాండ్ వైత్ పెక్ అనే చికాగో వ్యాపారవేత్త ఈ ఆడిటోరియం థియేటర్ ఆలోచన చేశాడట. 8 గంటల పని దినం కోసం ప్రాణ త్యాగం చేసిన – 1886 హేమార్కెట్ రక్తపాతం తరువాత– ఆయన ఈ ఆడిటోరియానికి రూపకల్పన చేసి చికాగోకి అంకితం చేశారు. ఇందులో థియేటర్ మాత్రమే కాకుండా ఆఫీస్ బ్లాక్, హెూటల్ కూడా ఉన్నాయి. ప్రపంచంలోనే అతి పెద్ద, గొప్ప, అత్యంత ఖరీదైన ఈ భవనం కోసం చికాగో ఆడిటోరియం అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారు.

1889లో ప్రారంభమైన ఈ ఆడిటోరియం చికాగోలో అప్పటి–ఎత్తైన భవనంగా, ఇప్పటివరకు రూపొందించిన తొట్టతొలి మల్టీస్టోరీడ్ బిల్డింగ్ గా చెబుతారు. ఈ భవనం దాటి కొంచెం ముందుకు వస్తే ఎడమవైపున నిర్మాణంలో ఉన్న సేల్స్ ఫోర్స్ భవనం కనిపిస్తుంది.

**చరిత్ర సృష్టించిన జీన్ గ్యాంగ్..**

పశ్చిమ లూప్ లో వెళుతున్న మా బోట్ ఓ భవనం ఎదుట ప్రత్యేకంగా ఆగింది. ఏంటా ఇదని చూస్తే.. మొత్తం ప్రపంచంలోనే ఓ మహిళ డిజైన్ చేసిన ఎత్తైన టవర్ ఇదే. పేరు సెయింట్ రెగిస్. ఇల్లినాయిస్ కి చెందిన ఆర్కిటెక్ట్ జీన్ గ్యాంగ్ ఈ భవన రూపకర్త.

చికాగో డౌన్ టౌన్ స్కై లైన్ ఆర్కిటెక్టులందరూ పురుషులే. ఇప్పడో మహిళా ఆర్టిటెక్ట్ ఘనతను చెప్పడానికే పడవను ఆపారు. 101 అంతస్తుల ఐకానిక్ స్కైలైన్ అది. మెలికలు తిరిగిన ఓ సెంట్ బాటిల్ ఆకారంలో కట్టారు. 2016 ఆగస్టులో ప్రారంభించి 2020లో అంటే 4 ఏళ్లలో పూర్తి చేశారు. అంతా సమానమనుకునే అమెరికన్ సమాజంలో ఓ మహిళ ప్రతిభను గుర్తించడానికి సుమారు 250 ఏళ్లు పట్టింది.

"ఆర్కిటెక్చర్ స్కూలు విద్యార్థులలో సగం మంది ఆడవాళ్లున్నా ఇప్పటికీ వివక్షే కొనసాగుతోంది. సమాన అవకాశాలు లేవు. సమాన వేతనాలు లేవు. ప్రొఫెషనల్ సపోర్టు ఉండదు. అవకాశం ఇస్తే పురుషుల్ని తలదన్నేలా ఆకాశ హర్మ్యాలను నిర్మిస్తారనడానికి జీన్ గ్యాంగ్ నిదర్శనం" అంటోంది చికాగో ఆర్కిటెక్ట్ సెంటర్. ఈ ఆకాశహర్మ్యాన్ని జీన్ గ్యాంగ్, ఆమె నిర్మాణ సంస్థ స్టూడియో గ్యాంగ్ రూపొందించారు.

అప్పటికి సమయం రాత్రి 9.15గంటలైంది. ఎండాకాలం కావడంతో పొద్దు సాంతం ఇంకా గూట్లో పడలేదు. పడమటి దిక్కున ఆకాశం నెత్తురుకక్కుకుంటున్నట్టు ఎర్రబారింది. ఎర్రబారిన సూర్యకిరణాలు అప్పుడప్పుడే మసకబారుతున్నాయి. పడవ ప్రయాణం సాగి ఆగుతోంది. దూరంగా నేవీ పియర్ లైటింగ్ కనిపిస్తోంది. జెయింట్ వీల్ గిర్రున తిరుగుతోంది. పడవ బయలుదేరిన చోటుకి వెనక్కి తిరుగుతోంది. అక్కడి నుంచి డౌన్ టౌన్ చూస్తుంటే– నా సామిరంగ– అనుకోవాల్సిందే. ఫోటోలు తీసుకోమన్నారు గాని లైటింగ్ పోయింది. పడవ నెమ్మదిగా బయల్దేరిన చోటుకు చేరంది. లంగరేసే దాకా మమ్మీలందర్నీ డెక్ పైన్నే ఉంచారు. ఓ ఐదు నిమిషాల తర్వాత అన్ని జాగ్రత్తలు చెప్తూ డౌన్ టౌన్లో డిన్నర్ ఎక్కడ చేయవచ్చో, నిద్ర లేకుండా ఎలా ఎంజాయి చేయవచ్చో చెబుతూ పడవ నుంచి దించడంతో మా స్కైలైన్ యాత్ర ముగిసింది.

**చికాగో డౌన్ టౌన్లో ఇంకేమి చూడవచ్చంటే...**

మిలీనియం పార్క్ (ది బీన్) , అబ్రహాం లింకన్ పార్కు, మిచిగన్ బీచ్, విల్లీస్ టవర్ స్కైడెక్, ఆర్ట్ ఇనిస్టిట్యూట్, నేవీపియర్, రెస్టారెంట్లు, కేఫ్‌లు, చికాగో థియేటర్లలో బ్రాడ్‌వే షో లేదా నాటకాన్ని చూడండి. ప్రపంచంలో అత్యంత ఖరీదైన ఫ్యాషన్ ఉపకరణాలు, బట్టలు, బ్యాగులు కొనుక్కోవాలంటే స్టేట్ స్ట్రీట్‌లో షాపింగ్ చేయండి. ఇదో దుకాణదారుల స్వర్గం! ఇవన్నీ ఎలా ఉన్నా మిచిగాన్ సరస్సులో బోట్ క్రూయిజ్ ఓ మధురానుభూతి.



# సీనియర్ జర్నలిస్ట్ నాయిని మధునయ్య ఆత్మహత్య

మరో కలం కార్మికుడు బలవన్మరణం పాలయ్యాడు. వివిధ దినపత్రికలలో సుదీర్ఘకాలం పనిచేసిన గోదావరిఖనికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నాయిని మధునయ్య ఆగస్టు 7వతేదీ ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్లు లెటర్ రాశారు. తను ఎదుర్కొంటున్న ఇబ్బందుల నుంచి తన కుటుంబాన్ని బయటపడేసి ప్రభుత్వం కాపాడాలని ఆయన రాసిన లేఖలో కోరారు. మధునయ్య భౌతికకాయాన్ని పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మదునయ్య మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు తెలంగాణ శాఖ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో జర్నలిస్టుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని వాటి నిరోధానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# ఫోటో జర్నలిస్టు ఖాద్రీ మృతి

హైదరాబాద్‌లో సీనియర్ ఫోటో జర్నలిస్టు సయ్యద్ బషీర్ పాషా ఖాద్రీ, అలియాస్ ఖాద్రీ భాయ్ అనారోగ్యంతో మరణించారు. సుదీర్ఘకాలంగా ఆయన ఈ వృత్తిలో కొనసాగుతున్నారు. ఆయన మృతికి నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య, కోశాధికారి ఎ.అమరయ్య, ఎన్.ఎ.జె తెలంగాణ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# సీనియర్ కెమెరామెన్ చంద్రశేఖర్ ఆకస్మిక మృతి

అనంతపురం జిల్లాలో టివి5 కెమెరామెన్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్ గుండెపోటుతో ఆకస్మికంగా చనిపోయారు. చంద్రశేఖర్ మృతి పట్ల అనంతపురంలో పనిచేస్తున్న విడియోగ్రాఫర్లు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు షఫీ, ఆర్.రామాంజనేయులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

యాజమాన్యం ఎక్స్‌గ్రేషియా

టివి5 కెమెరామెన్ చంద్రశేఖర్ గుండెపోటుతో చనిపోయిన వార్త తెలిసిన వెంటనే యాజమాన్యం స్పందించి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆయన సతీమణికి అందజేయనున్నట్టు యాజమాన్యం తెలియజేసింది. టివి5 ఛానల్ కోసం పనిచేసిన వారిని కష్టకాలంలో ఆదుకుంటామని టివి5 ఛైర్మన్ బి.ఆర్.నాయుడు తెలియజేసి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కెమెరామెన్ చంద్రశేఖర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు. యాజమాన్యం తరపున తక్షణ సాయంగా ఐదు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. చంద్రశేఖర్ కుటుంబానికి యాజమాన్యం ఆర్థిక సహాయం ప్రకటించడం పట్ల ఎపి వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, ఎపి బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్‌ను కృతజ్ఞతలు తెలియజేశాయి.



# ఈనాడు

10-8-1974

# ఎట్టకేలకు నిక్సన్ నిష్క్రమణ

## పదవికి రాజీనామా యిస్తూ ఫోర్డ్ కు అధికారాల అప్పగింత

## కొత్త ప్రెసిడెంట్ చే బాధ్యతల స్వీకారం

కొత్త ప్రెసిడెంట్ గెరాల్డ్ ఫోర్డ్

## ఆముదాలవలస చక్కెర ఫ్యాక్టరీ సీజనల్ కార్మికుల ఇబ్బందులు

ఈ నాడు...

డాలర్ విలువ పెరుగుదల

ఫోర్డ్ జీవితం

## గోదావరికి వరదలు

నిక్సన్ మెడ చుట్టిన వాటర్ గేట్

## కిరాణా దుకాణాల మూసివేతకు నిర్ణయం

నిక్సన్ భవిష్యం?

ఈనాడు కు హార్దికాభినందనలు

COLLEGE OF TECHNOLOGY & ENGINEERING

యాభై యేళ్ల క్రితం 1974 ఆగస్టు 10న విశాఖపట్నంలో ఆరంభించిన ఈనాడు తొలి సంచిక






సమాచార శాఖ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఐఎఎస్ అధికారి హిమాంశు శుక్లా, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న దృశ్యం





గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఐఎఎస్ అధికారి సంపత్‌కుమార్‌కు అభినందనలు తెలియజేసిన ఫెడరేషన్ ప్రతినిధివర్గం



మండపేటలో ఇటీవల మరణించిన జర్నలిస్టు సుబ్బరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన స్థానిక శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావుతో కాకినాడ జిల్లా ఫెడరేషన్ ప్రతినిధులు